STATE INFORMATION BUREAU
ANDHRA PRADESH

ఆంధ్రపత్రిక వారపత్రిక
చందా వివరాలు
రూ. పై. రూ. పై.
సంవత్సరం 16—50 31—25
అర్ధ సం. 8—50 16—50
3 నెలలు 4—50 8—50
నెల 1—50 2—50

303907

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడ ఎడిషన్ మాత్రం :
(ఆదివారపు సంచికతో సహా)

	విజంటుద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సరం చందా	64—50	73—00
అర్ధ సంవత్సరం	32—25	36—50
3 నెలల చందా	16—50	18—25
నెల చందా	5—50	6—25

ఉదయం *** విజయవాడ మంగళవారం 29-8-1972 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 146, 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

భారత్-పాకిస్తాన్‌లమధ్య నేడుకూడా అధికారస్థాయిలో చర్చలు

ప్రధాని ఇందిరాగాంధీతో పాక్ ప్రతినిధి వర్గం చర్చల అనంతరం ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 28 :

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి, పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి మధ్య ఇరవై నిముషాల సమాలోచనల అనంతరం, భారత్—పాక్ ప్రతినిధివర్గాలు మంగళవారం తిరిగి సమావేశం కాగలవన్న ప్రకటన జరిగింది.

ఈ సమావేశం మంగళవారం ఉదయం గం. 11.30 లకు జరగగలదని భావిస్తున్నారు.

పాక్ ప్రతినిధివర్గం రావల్పిండికి బయలుదేరి వెళ్లేలోగా ఇదే ఈ దఫాకు చివరి సమావేశం కాగలదు.

సిమ్లా ఒప్పందం అమలు సమస్యలపై చర్చకుగాను ఇక్కడకు వచ్చిన పాకిస్తాన్ అధికార ప్రతినిధివర్గం సభ్యులు ఇద్దరు, శ్రీ అజీజఅహ్మద్, పాక్ విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ రఫీరజా సోమవారం సాయంకాలం ప్రధానిని కలుసుకున్నారు.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరన్ సింగ్, ప్రధాని ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎన్. హక్‌సర్ కూడా ఈ సమాలోచనలలో పాల్గొన్నారు.

సిమ్లా ఒప్పందం సాఫీగా అమలు కావడంలో వచ్చిన విబేదాలను పరిష్కరించుకోవేందుకు భారత్, పాకిస్తాన్ అధికారులమధ్య నాలుగు దఫాలు సంప్రదింపులు జరిపిన అనంతరం పాకిస్తాన్ ప్రతినిధివర్గం ప్రధానమంత్రిని కలిసికొన్నది.

ఈ రోజు ఉదయం ఉభయదేశాల ప్రతినిధి వర్గాల మధ్య నాలుగవదఫా చర్చలు 11 గంటలకు ప్రారంభమై 130 నిముషాలసేపు జరిగింది. ఈ చర్చల అనంతరం ఏమి చెప్పదానికీ ఉభయ వర్గాల వారు అంగీకరించలేదు.

వారు మరల సమావేశం అవుతారా అనే విషయాన్ని కూడా వారు ధృవపరచ లేదు.

పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ అజీజఅహ్మద్ మంగళవారం నాడు రావల్పిండి రాగం రని అక్కడినుంచి వార్తలు వచ్చాయి. కాని, పాకిస్తాన్ ప్రతినిధివర్గం తిరుగు ప్రయాణానికి ఇంకా వేళ నిర్ణయం కాలేదని అధికార వర్గాల వారు చెప్పారు.

కమాండర్ల సమావేశం

నేడు సుచేత్‌ఘర్‌లో జరగవలసిన భారత్, పాకిస్తాన్ సైన్యాల కమాండర్ల సమావేశం యథాతథంగా జరగగలదని వీరుపేర్కొన్నారు. జమ్ము, కాశ్మీర్‌లో అదీన రేఖ గుర్తింపు పై వీరు చర్చలు జరుపుతారు. ఈ విషయమై కమాండర్లు రెండుసార్లు సమావేశం అయినవారు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. కమాండర్లు తమ పనిని కొనసాగించడానికి వీలు కలిగేటట్లుగా ఉభయ దేశాల అధిరులు విబేదాలను పరిష్కరించగలరని ఆశించారు.

ఇది ఇలా ఉండగా, భారత, పాకిస్తాన్ దేశాల నీనియర్ సైనిక కమాండర్లు నేడు సుచేతఘర్‌లో సమావేశమై నాలుగు గంటల పాటు చర్చ జరిపినట్లు రక్షణ శాఖ జారీ చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. వీరు మరల రేపు సమావేశం అవుతారు.

భారతదేశం తరపున లెఫ్టినెంట్‌జనరల్ పి. ఎస్. భగత్, పాకిస్తాన్‌తరపున లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్‌హమీద్‌ఖాన్ ఈ చర్చలలో పాల్గొన్నారు.

నేడే పాక్ ప్రతినిధి వర్గం నాయకుని తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : భారత ఉపఖండంలోని పరిణామాలపై చర్చకు చైనా ఉప విదేశాంగ మంత్రి చియోకువాన్ హువా విదేశ కార్యాలయ అధికారుల బృందం నేడు రావల్పిండికి వస్తున్నట్లు పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం చేసిన ప్రకటనపై ఢిల్లీలోని పరిశీలకులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు.

భారత, పాకిస్తాన్ అధికారుల మధ్య చర్చలు ముగిసే దశకు, కీలకమైన దశకు చేరుతున్న సమయంలో పాకిస్తాన్‌కు చైనా మంత్రి రావడం కుట్రగా పరిశీలకులు భావిస్తున్నారు.

పాకిస్తాన్ ప్రకటనలో ఉపయోగించిన పదజాలంపట్ల కూడా వీరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. భారత అధికారులతో జరిపిన చర్చలను గురించి చైనా ఉప విదేశాంగ మంత్రికి వివరించడానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ అజీజ అహ్మద్ మంగళవారం నాడు రావల్పిండి వస్తున్నట్లు పాకిస్తాన్ విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.

"వందేదార ధర తగ్గింతవరకూ స్వీట్సు గురించి వందల్లో రాయకూడదని నిర్ణయించుకున్నా."

జంటనగరాలలో నిషేధాజ్ఞలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 28 : ఇక్కడి ఆంధ్రప్రదేశ్ శాసనసభా భవనాలకు చుట్టు మైలు దూరం వరకు అయిదు గురు, లేదా అంతకు మించిన సంఖ్యలో వ్యక్తులు సమావేశం కారాదని నగర పోలీసు కమిషనర్ నిషేధాజ్ఞలు జారీ చేశారు.

ఈ ఉత్తర్వులు ఈ నెల 28వ తేదీ ఉదయం ఆరు గంటలనుంచి సెప్టెంబరు 2వ తేదీ వరకు అమలులో ఉంటాయి.

బస్తీలతోపాటు గ్రామీణ ఆస్తులకు కూడా పరిమితి

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : గ్రామీణ ఆస్తులకు పరిమితి విధింపు విషయంలో, ముఖ్యమంత్రుల సభ సూచనలు పరిశీలనలో కలవని, త్వరలోనే తుది నిర్ణయాలు జరగగలవని నేడు లోక్‌సభలో ప్రకటన జరిగింది.

కేంద్రం ఉద్దేశిస్తున్న బస్తీల ఆస్తుల పరిమితి బిల్లు, స్వంతదారు నివసించడానికి వినియోగించే వాటాను (ఫిజికల్ పైజ్), ఆఫీసు వ్యవహారాలకు ఉపయోగించుకొనే దానిని ప్రాతిపదికగా తీసుకొనదని నేడు లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో వ్రాత మూలకంగా సమాధానమివ్వబడింది.

కేంద్ర—రాష్ట్ర మంత్రులకు కేటాయించే గృహ వసతికి అనువుగా ఈ బిల్లు వుండగలదా అన్న ప్రశ్నకు ఈ సమాధానమివ్వబడింది.

బస్తీల ఆస్తులు—భాగిస్థులాలు అన్యాక్రాంతాన్ని నిషేధిస్తూ కొన్ని రాష్ట్రాలు చట్టాలు చేశాయని, కేంద్రం ఉద్దేశించిన బిల్లులో కూడా, బిల్లు లక్ష్యాలను నిష్ఫలం చేసే విధంగా ఆస్తుల ట్రాన్స్‌ఫర్లను నిరోధించే నిబంధనలు వుండగలవని కూడా వివరణ జరిగింది.

వ్యవసాయ భూముల పరిమితులకు సంబంధించిన అనేక అంశాలపై వివిధ రాజకీయ పక్షాలనుంచి నివేదికలు ప్రభుత్వానికి అందినవని, బస్తీల ఆస్తుల పరిమితికి ఉద్దేశిస్తున్న బిల్లుపై అలాంటి నివేదికలు అందలేదని కూడా సభవారికి చెప్పడం జరిగింది.

గ్రామీణ ఆస్తులకు పరిమితుల విధింపు విషయంలో, ముఖ్యమంత్రుల సభ సూచనలు పరిశీలనలో కలవని, త్వరలోనే తుది నిర్ణయాలు జరగగలవని కూడా చెప్పారు.

వ్యవసాయ భూములపై వచ్చే రాబడి బట్టి గాక, నీరు అందుబాటు, భూసార వగైరాలనుబట్టి పరిమితుల విధింపు జరుగుతున్నదని, ప్రభుత్వానికి దత్తమయ్యే మిగులు భూములకు పరిహారంచెలి లంబడుతుంది, కనుక వారు జీవనోపాధిని కోల్పోగలరన్న ప్రశ్న ఏర్పడదని కూడా వివరణ జరిగింది.

—:o:—

వెనిజులా విమానం కూలి 24 మంది మృతి

వెనిజులా, ఆగస్టు 28: ప్రపంచంలోని అత్యున్నత జలపాతమైన సాల్టోడెల్ ఏంజెల్ నుంచి నిన్న తిరిగి వస్తున్న ఒక వెనిజులా డిసి—3 విమానం కూలిపోగా 24 మంది మరణించారు.

సహాయచర్యలు సాగించడానికి హెలికాప్టర్‌పై వెళ్లినవారు ఒక స్త్రీ యింకా బతికే వున్నదని రేడియో ద్వారా తెలిపారు గాని ఆసుపత్రికి తీసుకు వచ్చేలోపలే ఆమె మరణించింది.



వస్త్రాల ఎగుమతి వ్యాపారం జాతీయం: సూత్రప్రాయంగా కేంద్రం నిర్ణయం

రాజ్యసభలో మంత్రి మిశ్రా ప్రకటన: పారిశ్రామిక వేత్తల తీరు ఎంతమాత్రం బాగుండనందున ప్రభుత్వ చర్య

న్యూఢిల్లీ, ఆగస్టు 28: వస్త్రాల ఎగుమతులలో జవుళి పరిశ్రమతీరు ఎంతమాత్రం బాగులేదనీ, అందుచేత వస్త్రాల ఎగుమతి వ్యాపారాన్ని స్వాధీనం చేసికోవాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిశ్చయించిందనీ నేడు రాజ్యసభలో శ్రీ బాబూభాయ్‌చినాయ్ ప్రశ్నకు విదేశ వాణిజ్యశాఖామంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా బదులుచెప్పుతూ వెల్లడించారు.

భారతదేశ జవుళి ఎగుమతులకు రక్షణ కల్పించాలని తాము బ్రిటన్‌తో వాదించినప్పుడు భారతదేశ పారిశ్రామికవేత్తలు తాము అంగీకరించిన కోటాను పంచడంలేదని బ్రిటిష్ ప్రభుత్వం పేర్కొన్నదని శ్రీ మిశ్రా చెప్పారు.

1968—69 లో భారతదేశం నుంచి బ్రిటన్‌కు పంపవలసిన కోటా 19.57 కోట్ల చదరపు గజాలుకాగా, 15.8 కోట్ల చదరపు గజాలు, 69—70 లో 20.3 కోట్ల చదరపు గజాలకు 770 లక్షల చదరపు గజాలు, 70—71 లో 20.5 కోట్ల చదరపు గజాలకు 11.2 కోట్ల చదరపు గజాలు 71—72 లో 20.7 కోట్ల చదరపు గజాలకు 3.6 కోట్ల చదరపు గజాలు (72 జనవరివరకు) ఎగుమతి చేసినట్లు శ్రీ మిశ్రా తెలిపారు.

శ్రీ కృష్ణకాంత్ ప్రశ్నలు మంత్రి జవాబిస్తూ, ఎగుమతి వ్యాపారాన్ని పూర్తిగా స్వాధీనం చేసికోరాదన్న ప్రభుత్వ నిశ్చయాన్ని పునరుద్ఘాటించారు. ఈ వ్యాపారాన్ని అంతటినీ ప్రభుత్వం నిర్వహించలేదనీ, అ జాతీయ ఆర్థిక వ్యవస్థకు పరిమితులు ఉన్నవి విషయంలో ప్రభుత్వం సహకారం చేయలేదనీ అనుమతి అన్నారు. దిగుమతులలో 75 శాతం ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా జరుగుతుండగా, ఎగుమతులలో 25 శాతం మాత్రం ప్రభుత్వ రంగం ద్వారా జరుగుతున్నాయి. ప్రభుత్వ వాణిజ్య సంస్థ ద్వారా ఎగుమతి చేసే వస్త్రాల జాబితాలలో ఉన్న పాదరక్షలను ప్రయివేట్ రంగం ద్వారా ఎందుకు ఎగుమతికి అంగీకరిస్తున్నారని ప్రశ్నించగా, పాదరక్షలు ఆ జాబితాలో ఉన్న పరిస్థితిని తెలిసికోవలసి ఉన్నదన్నారు. పాదరక్షల ఎగుమతిలో ప్రభుత్వ వాణిజ్య సంస్థ బాగా పని చేసిందన్నారు.

శ్రీ కోట పున్నయ్య ప్రశ్నకు శ్రీ మిశ్రా జవాబిస్తూ, దిగుమతిచేసికొన్న ముడి వస్తువులను సరఫరా చేయడంలో లాభాలు గడించడంలో ప్రభుత్వ వాణిజ్య సంస్థ గుత్త వ్యాపారులతో పోటీ పడుతున్నదన్న ఆరోపణను ఖండించారు. విడివిడి వస్తువులపై ఎంతలాభం పొందుతున్నదీ ప్రజాక్షేమం దృష్ట్యా చెప్పరాదన్నారు.

అయితే ప్రభుత్వ వాణిజ్య సంస్థ, లోహాలు, ఖనిజాల వ్యాపార (ఎం. ఎం. టి. సి.) సంస్థ దిగుమతిచేసికొనే ముడి వస్తువులకు సంబంధించిన ధరల విధానాన్ని ఒక సంఘం నిర్ణయిస్తున్నదనీ, ఈ సంఘంలో ఎగుమతి, దిగుమతుల చీఫ్ కాంట్రోలర్, పారిశ్రామిక వేత్తల ప్రతినిధులు, విదేశ వాణిజ్య, ఆర్థిక శాఖల ప్రతినిధులు, ప్రభుత్వ వాణిజ్య సంస్థ లోహాలు, ఖనిజాల వ్యాపార సంస్థల ప్రతినిధులు ఉన్నారనీ చెప్పారు.

భూపరిమితులు బిల్లు:

బినామీ విడాకులు చెల్లకుండా ఏర్పాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 28 : భూకమతాల గరిష్ఠ పరిమితి బిల్లు లక్ష్యాన్ని నమ్ము చేయడానికి, భూస్వాములు పొందుతున్న విడాకులుచెల్లకుండా చట్టంలో కట్టుదిట్టాలు చేస్తున్నట్లు వ్యవసాయమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు శాసన సభలో ప్రకటించారు.

శ్రీ వంకస్వామినారాయణ (కం) ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం కోర్టులో 10 రోజులలో విడాకులు కోరుతూ 150 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. జనవరి నుండి రాష్ట్రంలో విడాకులు కోరుతూ వివిధ కోర్టులలో 352 దరఖాస్తులు దాఖలు అయినట్లు చెప్పారు. భూకమతాల గరిష్ట పరిమితి విధించేబిల్లు ఇప్పుడు సంయుక్త పరిశీలన సంఘం ముందువుందని, అందులో విడాకుల ద్వారా చట్టాన్ని నమ్ము చేయకుండా నిరోధించే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వివరించారు.

పశ్చిమగోదావరి జిల్లాజడ్జి ఒక నివేదిక పంపుతూ, విడాకులను కోరుతూ ఈ ఏడాది అధిక సంఖ్యలో దరఖాస్తులు దాఖలు అయినాయని, ఇంత మొత్తంలో ఎప్పుడూ దాఖలు కాలేదని, భూపరిమితుల చట్టం లక్ష్యాన్ని దెబ్బతీయడానికి ఇలా జరిగినట్లు భావించబడుతున్నదని పేర్కొన్నారని ముఖ్యమంత్రి వివరించారు.

అంతకుముందు శ్రీ సత్యనారాయణ సావధాన తీర్మానాన్ని ప్రవేశపెడుతూ భూపరిమితుల చట్టానికి వెన్నుపోటు పొడవడానికి పశ్చిమగోదావరి జిల్లా భూస్వాములు భార్యాభర్తలు విడిపోవడానికి విడాకులకు అర్జీలు పెడుతున్నారన్నారు. ఈ జిల్లాలో ఈ కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నదని కోర్టులలో కూడా విడాకుల దావాలను శీఘ్రంగా పరిష్కరం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

నర్సాపురం కోర్టులోనే 800 అర్జీలు దాఖలైనట్లు శ్రీ సత్యనారాయణ తెలిపారు. పూర్వం హరిశ్చంద్రుడు సత్యం కోసం భార్యను విడనాడాడని, ఇప్పుడు సంపన్నులు భూమికోసం భార్యలను వదులుకొంటున్నారని ఆయన వివరించారు. అయితే విడాకులు పొందిన వారు కలిసే జీవిస్తున్నారని, భూమి కాపాడు కోవడానికి విడాకులు పొందుతున్నారని ఈ విషయంలో పోలీసు బలగాన్ని ఉపయోగిస్తే బయటపడగలదని ఆయన అన్నారు.

అప్పుడు ముఖ్యమంత్రి బదులుచెబుతూ వారికి విడాకులు మిగులు తాయని, భూమి మాత్రం ప్రభుత్వానికి వస్తుందని అన్నారు. భూమి తీసుకోవడం మినహా దంపతులు గురించి తాము ఏమి చేయజాలమని ముఖ్యమంత్రి చమత్కరించారు.

రాష్ట్రంలో ఎరువుల కుంభకోణం: నలుగురు అధికారులపై ఛార్జిషీటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : లోక్‌సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. షిండే మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఎరువుల రవాణా కుంభకోణంలో అవినీతి చర్యలకు పాల్పడిన నలుగురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై అవినీతి నిరోధక చట్టం క్రింద నేరారోపణ పత్రాలు దాఖలు చేయబడగలవని చెప్పారు.

ఈ ఎరువుల కుంభకోణంపై దర్యాప్తు జరపాలని పార్లమెంటులోను, రాష్ట్ర శాసనసభలోను సభ్యులు పట్టుబట్టారని, ఈ కుంభకోణంలో దాదాపు కోటి రూపాయలు దుర్వినియోగమైనవని, దీనిపై సి. బి. ఐ. దర్యాప్తునకు కేంద్రం ఉత్తర్వు చేసిందని ఆయన తెలిపారు.

ఎరువుల కుంభకోణంలో రాష్ట్ర మాజీ రెవిన్యూ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి పాత్ర అధికంగా కలదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించినప్పటికీ నిర్దిష్టమైన సాక్ష్యం లేనందువల్ల సి. బి. ఐ. అధికారులు శ్రీ తిమ్మారెడ్డిపై దర్యాప్తు జరపడంలేదని మంత్రి చెప్పారు.

సి. బి. ఐ. ఇప్పటికి 33 సంస్థలకు సంబంధించి దర్యాప్తు పూర్తి చేసింది. వీడు కా లధర్మం చెందారు.

సంస్థలు చేసిన 33 ఫిర్యాదులపై దర్యాప్తు జరిగి ఈ అన్ని సంస్థలపైనా చార్జిషీట్లు దాఖలు చేయబడినవి.

ఇతరులపై కూడా దర్యాప్తు జరుగుతున్నది. అనుమానించబడిన సంస్థలకు చెందిన రోడ్డు రవాణా కార్యకలాపాల విషయంలో అనేక రికార్డు పుస్తకాలను పరిశీలించడానికి జాగు జరిగింది.

1960 నుంచి 1969 వరకు సుమారు మూడు వేల రవాణా కార్యక్రమాలు జరిగినవి.

31 సంస్థలు 192 పార్శ్వ రవాణా చేసినవి. ఈ కార్యక్రమములో 3368 మోటారు వాహనాలు వినియోగించబడినవి.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రలలో దర్యాప్తు జరువవలసి ఉన్నందున జాప్యానికి మరొక కారణంగా పేర్కొనబడింది.

శ్రీ కె. రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, తెలంగాణాలో వ్యవసాయాభివృద్ధికి కేంద్రానికి ప్రత్యేకమైన సమగ్ర ప్రణాళిక ఏదీ లేదని చెప్పారు.

బెంగుళూరు, ఆగస్టు 28: శ్రీ ఎన్. మాధవరావు మైసూరు మాజీ— దివాను నేడిచ్చట కా లధర్మం చెందారు.

సోమశిల ప్రాజెక్టు నిర్మాణ పథకం: కేంద్రమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : సోమశిల ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేసిన ప్రతిపాదనను నీటిపారుదల, విద్యుత్ పథకాల కేంద్ర సలహా సంఘం పరిశీలించవలసి ఉన్నదని నేడు రాజ్యసభలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎన్. కురీల్ చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎం. శ్రీనివాసరెడ్డి, శ్రీ బి. పాపిరెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ పెన్నానదిపై రు. 33.52 కోట్ల వ్యయంతో సోమశిల ప్రాజెక్టును నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించినదని, ప్రస్తుతం ఉన్న 2.53 లక్షల ఎకరాల ఆయకట్టు భూములకు నీటిపారుదల సౌకర్యాలను పటిష్టం చేయాలని, ఇది గాక 1.59 లక్షల ఎకరాల మేరకు కొత్త భూమిని సాగులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వము ఈ పథకాన్ని తలపెట్టినదని చెప్పారు.

—:o:—

కొచ్చిన్, ఆగస్టు 28 : కొబ్బరి పీచు పరిశ్రమ అభివృద్ధి పథకాలు రూపొందించడానికి నియమించిన సంఘం అధ్యక్షులుగా శ్రీ కె. కె. వాయర్ నియమితులయ్యారు.

గురువారంనాటి సాయుధ అతిక్రమణ ఉదంతం:

భారత ప్రభుత్వానికి నేపాల్ నిరసన

ఖట్మండు, ఆగస్టు 28 : నేపాల్ ఆగ్నేయ సరిహద్దులో గడచిన గురువారంనాడు భారత్ నుంచి సాయుధ చొరబాటు జరిగినందుకు భారత్‌కు నేపాల్ కొద్దిపాటి నిరసన తెలిపిందని, విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు నేడు తెలిపారు.

నేపాల్ విదేశాంగ మంత్రి గ్యానేంద్ర బహదూర్ కర్కి నిన్న భారత రాయబారి శ్రీ ఎల్. పి. సింగ్‌ను పిలిపించి "తగు చర్య" గైకొనవలసిందిగా భారత్‌ను కోరే పత్రానికి అందజేయడం జరిగిందని అధికారులు చెప్పారు.

సాగర్‌నాథ్ ప్రాంతంలో చొచ్చుకువచ్చిన వారితో సంఘర్షణలో ఒక పోలీసు మరణించాడని నేపాల్ అంతరంగిక వ్యవహారాల మంత్రి నిన్న నేపాల్ పార్లమెంటులో చెప్పారు.

ఒక నేపాల్ పోలీస్ మృతి : మంత్రి వివరణ

ఖాట్మండు, ఆగస్టు 28 : భారతదేశంనుంచి ఆయుధాలతో అక్రమంగా దక్షిణ సరిహద్దు దాటి నేపాల్‌లో ప్రవేశించినవారితో జరిగిన సంఘర్షణలో ఒక నేపాల్ పోలీసు ఉద్యోగి మరణించినట్లు నేపాల్ దేశీయాంగశాఖ మంత్రి జోగ్‌మెహర్ శ్రేష్ఠ నిన్న పార్లమెంటులో చెప్పినట్లు స్థానిక జాతీయ వార్తా సంస్థ పేర్కొన్నది.

అక్రమ ప్రవేశకులను గుర్తించడం జరగలేదు. కాని 1961—62 లో జరిగినటువంటి సంఘటన అని పరిశీలకులు అంటున్నారు. అప్పటి రాజు మహేంద్ర నేపాల్‌లో పంచాయతీ ప్రభుత్వ విధానాన్ని రద్దుచేసినప్పుడు నేపాల్ రాజకీయవాయులు కొందరు భారత దేశంలో ఆశ్రయం తీసుకున్నారు.

అక్రమ ప్రవేశకులు నేపాల్‌లో సాగర్‌నాథ్ ప్రాంతంలో గత గురువారం ప్రవేశించి, ఒక పోలీసు స్టేషన్‌పై దాడిచేసినట్లు మంత్రి చెప్పారు. దాడి చేసిన వారితో గాయాలుపడిన వారిని తిరిగి భారత ప్రాంతంలోనికి తీసుకు వెళ్లిపోయారని కూడా పేర్కొన్నారు.

—:o:—

నర్సాపురం టీచర్ ఆమరణ నిరాహారదీక్ష

నర్సాపురం, ఆగస్టు 28 : నర్సాపురంలో మునిసిపల్ ఉపాధ్యాయుల సమ్మె ఉధృతరూపం దరించింది. నిన్నటినుంచి అమరణ నిరాహారదీక్ష ప్రారంభించిన శ్రీ గాధవజ్జల సత్యనారాయణను నిన్న పట్టణంలో ఊరేగించారు. (స్వ.వి)

ఇద్దరు నక్సలైట్ల పట్టివేత

హైదరాబాద్, ఆగస్టు 28 : నల్గొండ జిల్లాలోని మహబూబాబాద్ సమీపంలో గల అడవుల్లో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య నిన్న జరిగిన సంఘర్షణలో ఇద్దరు నక్సలైట్లు పట్టుబడ్డారు. ముగ్గురు పారిపోయారు.

అరెస్టు అయిన వ్యక్తులు మే 12 న తేదీన పోలీసులతో జరిగిన సంఘర్షణలో మరణించిన లింగన్న అనే వ్యక్తి దళానికి చెందినవారని చెప్పబడుతోంది.

సిమెంట్ కార్మికుల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : సిమెంటు కార్మికులకు తాత్కాలిక సహాయం చేయడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చేసిన సూచనను ఐ. ఎన్. టి యు సి. నాయకులు అమోదించారు. 12 రోజులుగా జరుగుతున్న సిమెంట్ కార్మికుల సమ్మెను తక్షణం విరమించడానికి అంగీకరించారు.

ఐ. ఎన్. టి. యు. సి. కార్యదర్శి శ్రీ హెచ్. ఎస్. త్రివేది, ఒక ప్రకటనలోనూ ప్రధాని ఇచ్చిన వాగ్దానాన్ని పురస్కరించుకొని, ట్రేడ్ యూనియన్ నాయకులు సిమెంట్ కార్మికులకు తక్షణమే వేతనాల మార్పు జరగాలన్న కోర్కెను ఉపసంహరించుకొనడానికి అంగీకరించారన్నారు.

ఓమ్
భగవంతుని కోసం వెదకవలెనా ?
మనస్సే గుడిగా భావించి అంతరాత్మనే దైవంగా ధ్యానించండి. సర్వాన్నే యిలకు రప్పించిన సాధ్విమణి అయిన సతీ అనసూయాదేవి అడుగు జాడలో నేటి భారత స్త్రీలకు ఆదర్శ ప్రాయములు.
భక్తితో సాధించ లేనిది యేదియు లేదు. భగవంతునికి వలయు పరిమళ సాంబ్రదాయమంతయూ అంబికా దర్బార్ బత్తిలో గలదు.
భక్తులకు కావలసిన ధ్యానదృష్టియగల సమర్థత గలది అంబికా దర్బార్‌బత్తి.
అంబికా దర్బారుబత్తి తయారుచేయువారు :
AMBICA DURBAR BATHI
Manufacturers: AMBICA CHEMICAL PRODUCTS
అంబికా కెమికల్ ప్రొడక్ట్స్ (రిజిస్టర్)
పప పు పేట - ఏలూరు

ఉద్యోగ అవకాశములు

మా 3 బ్యాంక్, ఆల్‌వర్డ్ యూనిక్ జువెల్ మాడల్ ట్రాన్సిస్టర్ అమ్మకమును అభివృద్ధి చేయుటకు 25% కమిషన్‌పై ఏజెంట్లు కావలెను. అసలు ధర రు. 125. ఏజెంట్లకు కాంపిల్ రు.62.50కునంపబడును. వ్రాయండి Mayur Agencies APM Jaigang, Aligarh-19.

హోమియోపతి వైద్య విధానముపై కలుగుల నమర వంతెనగ పోస్టల్ ట్యూషన్ నడుపబడును.
పాస్పెక్టస్ కొరకు మాకు వ్రాయండి
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ,
27-1-24, ఏలూరు రోడ్, గవర్నరుపేట, విజయవాడ—2.

అభ్యుదయ కళాశాల

(వల్లూరు బసవయ్య మెమోరియల్ ధర్మసంస్థచే స్థాపింపబడినది)
విజయవాడ 0

ప్రభుత్వము వారిచే అనుమతించబడిన పై జూనియర్ కాలేజియందు ఇంటర్ మీడియట్‌లో చేరుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములను బందరు రోడ్డుమీద R. T. C. ఆఫీసు ఎదురు రోడ్డుయందలి కాలేజి యందు రు. 3 లు చెల్లించి వెంటనే పొందగోరుతాము.

సెక్రటరి.

ది గుంటూరు కోఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్,
పట్టాభిపురం, గుంటూరు—4.

నీలు చేసిన టెండర్లు "లంప్‌సమ్" పద్ధతిపై పైన పేర్కొన్న సొసైటీ ప్రెసిడెంటు గారిచే యీ దిగువ నుదహరించిన పనులకు రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి 9—9—72 మధ్యాహ్నము 3 గంటలవరకు పట్టాభిపురం, గుంటూరులోనివారి ఆఫీసు వద్ద తీసికొనబడును.

వరుస నెంబరు	బ్లాకు పేరు	పని పేరు	టెండరు ఖరీదుఅమ్మకపు వన్నుతో సహా	సెడ్యూలు ధరావతు సొమ్ము	పని పూర్తి చేయు కాలము
1.	A	పై సొసైటీ వారి 3 వ కాలనీలో(J. K. C. College) గ్రేవల్‌రోడ్డు వేయుట.	రు.—పై. 10—30	రూ. 250	20రోజులు
2.	B	డిటో	డిటో	500	1 నెల
3.	C	డిటో	డిటో	450	1 నెల

టెండరు సెడ్యూలు పైనుదహరించిన సొసైటీవారి కార్యాలయములో 1—9—72 తేదీనుండి 8.9.72 తేదీ వరకు ఆఫీసు పని చేయు కాలములో సెడ్యూలు ఖరీదు నగదు రూపకముగా చెల్లించి పొందవలెను.

టెండరు సెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు. ఒకే కంట్రాక్టరు మూడు బ్లాకులకు టెండర్లు దాఖలు చేయదలచుకొనిన ప్రతి బ్లాకుకు విడివిడిగా టెండరు దాఖలు చేయవలెను గాని ఏ కంట్రాక్టరుకయినను ఒక బ్లాకుకంటే ఎక్కువ యివ్వబడదు. ఏ టెండరుకయినను కారణము చెప్పకనే నిరాకరించు అధికారము సొసైటీకి కలదు.

కె. కృష్ణకిషోర్,
ప్రెసిడెంటు.

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 273, 274

ఈ క్రింద వివరించిన పనులకు ఈ క్రింది సంతకపు దారునిచే 20—9—1972తేదీ వరకు సీల్డు టెండర్లు తీసుకొనబడును.

వ.నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావతు
273.	ఏలూరు : నీటి సరఫరాను అభివృద్ధి పర్చుటకుగాను 150 ఎం.ఎం. (6అం) వ్యాసముగల ట్యూబ్‌వెల్ ఏర్పాటు చేయుట.	రు. 12,000	రు. 300
274.	రావికంపాడు : మంచినీటి ఏర్పాట్లకు గాను 100 ఎం.ఎం. (4 అం) వ్యాసం గల ట్యూబువెల్ ఏర్పాటు చేయుట.	5,500	138

(రెండు ఐటెములు మాత్రం)

ఈ క్రింది సంతకపు దారుని ఆఫీసు నుండి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు ఫారంలు ఖరీదు పెట్టు 1కి రు. 10—00 వంతున లోకముగా చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్, లేక డివిజనల్ క్యాషియర్ (పే), విజయవాడ లేక దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఏ స్టేషను మాస్టరు కైనను చెల్లించి (తిరిగి యివ్వబడదు) రసీదును టెండరు ఫారముల కొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చి 18—9—72తేదీవరకు చెల్లించి (తిరిగి యివ్వబడదు) రసీదు టెండరు ఫారముల కొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చి 18—9—72తేదీవరకు టెండరు ఫారములను పొందవచ్చును. తేదీ: 15—9—1972కు తర్వాత పోస్టులో టెండరు ఫారములు సరఫరా చేయబడవు.

టెండరు ఫారములు స్వయంగా తీసుకొనుటకు ఆఖరుతేది 18—9—1972 సా:5గం.
ధరావతు చెల్లించుటకు ఆఖరు తేది : 19—9—1972 సా: 3 గం.
టెండరు ఫారములు దాఖలు చేయుటకు ఆఖరు తేది: 20—9—1972సా: 3 గం.
టెండర్లు తెరువబడు తేది, సమయము : 20—9—72 సా: 3—30 గం.

డివిజనల్ సూపరింటెండెంట్
విజయవాడ.

Pub 222/12 73

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు నెం. 275, 276

ఈ క్రింద వివరించిన పనులకు ఈ క్రింది సంతకపు దారునిచే 20—9—1972తేదీ సా: 3 గంటల వరకు సీలు వేసిన టెండర్లు తీసుకోబడును.

వ.నెం.	పని పేరు	సుమారు విలువ	ధరావతు
275.	గుడివాడ్లేరు : మంచినీటి ఏర్పాటుకు గాను 100 ఎం.ఎం. (4 అం) వ్యాసం గల ట్యూబ్‌వెల్ ఏర్పాటు.	రు. 3500	రు. 88
276.	తెన్నేరు : మంచినీటి యేర్పాటుకుగాను 100 ఎం.ఎం. (4 అం) వ్యాసంగల ట్యూబ్‌వెల్ ఏర్పాటు	3500	88

(రెండు ఐటెములు మాత్రం)

ఈ క్రింది సంతకపు దారుని ఆఫీసు నుండి పొందిన నిర్ణీత ఫారములలోనే టెండర్లు దాఖలు చేయవలెను. టెండరు ఫారములు సెట్టు 1కి రు. 10—00 వంతున లోకముగా చీఫ్ క్యాషియర్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ లేక డివిజనల్ క్యాషియర్ (పే), దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ లేక ద. మ. రైల్వేకు చెందిన ఏ స్టేషను మాస్టరు కైనను చెల్లించి (తిరిగి యివ్వబడదు) రసీదును టెండరు ఫారముల కొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చి 18—9—72తేదీవరకు చెల్లించి (తిరిగి యివ్వబడదు) రసీదు టెండరు ఫారముల కొరకు దాఖలు చేయు అభ్యర్థనకు జతపర్చి 18—9—72తేదీవరకు టెండరు ఫారములను పొందవచ్చును. తేదీ: 15—9—1972కు తర్వాత పోస్టులో టెండరు ఫారములు సరఫరా చేయబడవు.

టెండరు ఫారములు స్వయంగా తీసుకొనుటకు ఆఖరుతేది 18—9—1972 సా:5గం.
ధరావతు చెల్లించుటకు ఆఖరు తేది : 19—9—1972 సా: 3 గం.
టెండరు ఫారములు దాఖలు చేయుటకు ఆఖరు తేది: 20—9—1972సా: 3 గం.
టెండర్లు తెరువబడు తేది, సమయము : 20—9—72 సా: 3—30 గం.

డివిజనల్ సూపరింటెండెంట్
వర్క్స్ బ్రాంచి, విజయవాడ.

Pub. 219/72 73

ఇవ్వవలసినది ఏమి?
ఉచిత ప్రతులకు వేడి వ్రాయండి.
పి. బి. నెం. 1588.
సికింద్రాబాదు—3 (ఎ.పి)

హోమియోపతి

హోమియోపతిక్ డాక్టరుగా రిజిస్ట్రేషన్ పొందుటకై ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. Board of Homeopathic Practitioners, Punjab, Fazilka (Punjab).

కావలెను

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల, గుడివాడ పాలిటెక్నిక్‌లో జూనియర్ లెక్చరర్ కావలెను. మొదటి లేక రెండవతరగతి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగి కనీసము 50% మార్కులతో ఉత్తీర్ణులైయున్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు సెక్రటరి అండ్ కరస్పాండెంట్ వారికి 6 సెప్టెంబరు 1972 తేదీ లోపు అందునట్లు పంపవచ్చును. దరకాస్తులు కాపీలను రిజిస్ట్రార్, ఆంధ్రా యూనివర్సిటీ, వాల్తేరు వారికి మరియు జిల్లా విద్యాశాఖాధికారి, కృష్ణా, మచిలీపట్నం వారికి పంపవలెను. ప్రభుత్వ నిబంధనల మేరకు వేతనములు.

— సెక్రటరి కరస్పాండెంట్.

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో os/57/69
IA 732-733 734/7.

సన్నారెడ్డి కోదండరామిరెడ్డి వగైరా పిటీషనర్లు దువ్వూరు సుబ్బమ్మ వగైరా రెస్పాండెంట్లు, మారంరెడ్డి మదుసూదనరెడ్డి Styling himself as దువ్వూరు మదుసూదనరెడ్డి మైనరు అయినందున గార్డియన్ తండ్రి మారంరెడ్డి కృష్ణానందంరెడ్డి గారికి—యిందువల్ల తెలియజేయడమేమనగా పై దావాలో పై వారిని 7 వ ప్రతివాదిగా చేర్చమనివ్వి సదరు మైనర్కు వారి తండ్రి కృష్ణానందంరెడ్డిని గార్డియన్‌గానియమించమన్నిఆప్రకారం దావా అర్జీలో సవరించవలసినట్లు, కోరుచూ దాఖలుచేసిన పై పిటీషనులు30—8—72 ది వాయిదా వేయబడి వున్నది. ఆక్షేపణ వున్నయెడల పై వాయిదారోజున 10 గంటలకు హాజరై తెలుపుకోవలయును. —

R. V. Krishnamoorthy
పిటీషనర్ల అడ్వకేటు

మైసూరు ప్రభుత్వము
పోర్టు పర్చేసు డిపార్టుమెంటు
నోటీసు

ఎడ్వర్టయిజ్‌మెంటు నెం: P11/149 ఆగస్టు 72
10—20 ఎం. ఎ. ఫ్లోరోస్కోపిక్ స్క్రీన్—రే యూనిట్ సప్లయి చేయుటకై తేది 21—9—1972 సా. 4 గంటలవరకు డైరెక్టర్ స్టోర్సు, పర్చేస్ డిపార్టుమెంటు వారిచే సీల్డు టెండర్లు అందుకొనబడును.

టెండర్లు పెట్టదలచిన వారు, దరఖాస్తు పైన డైరెక్టర్ స్టోర్సు పర్చేస్ డిపార్టుమెంటు వారినుండి టెండర్లు దాఖలు చేయుటకు అవసరమైన టెండరు ఫారములు పొందవచ్చును. ఇట్టి అభ్యర్థనలతోపాటుగా ఒక సెట్టు ఫారముల ఖరీదుగా నిర్ణయింపబడిన రు. 5 (అయిదు రూపాయలు మాత్రము) లోకము రూపములో పంపవలెను. ఈ సొమ్ము తిరుగు జమరాదు. ఈ టెండరు ఫారములు తేది 21—9—1972 ఉ. 11 గంటలవరకు విక్రయింపబడును.

టెండర్లకు తమ కొటేషనులను పెలిగ్రాము ద్వారా తెలియజేయు పక్షములో అది మొదలు 3 దినములలోగా పూర్తివివరములతో కొటేషనులు పంపుకొనవలెను. అట్లు చేయనంతట సదరు కొటేషనులు గమనింపబడవు.

ఫారములఖరీదుక్రింద చెక్కులు మరియు పోస్టాఫీసు స్టాంపులు అంగీకరింపబడవు మరియు ఫారములు వి. పి. పి. గా పంపబడవు.

(బి ఆర్. రంగస్వామయ్య)
ఫర్ డైరెక్టర్,
స్టోర్స్ పర్చేస్ డిపార్టుమెంటు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
టెండర్లు అందుకొనుటకు గడువు పొడిగింపు నోటీసు

తేది 17—8—1972 నాడు ఆంధ్రపత్రిక యందు ప్రకటింపబడిన టెండరు నోటీసు ప్రకటనయందలి 2, 4, 9 మరియు 10 అయిటములు నెంబర్లకు సీల్డు టెండర్లు అందుకొనబడు ఆఖరు తేదీ 2—9—1972 సా. 3 గంటలకు పొడిగింపబడినది. దాఖలైన టెండర్లు అదే దినము సా. 3—30 గంటలకు హాజరైయున్న టెండరర్లు, లేక హాజరు గాదలచిన వారి అధికారము గల యేజెంట్ల యెదుట, తెరువబడును.

పై అయిటములకు సంబంధించిన పూర్తి వివరములతోగల టెండరు షెడ్యూళ్ళు మరియు స్పెసిఫికేషనులు యొక్క కాపీలు పని దినములందు పని వేళలయందు యీ క్రింది సంతకము దారునుండి తేది 31—8—1972 మ. 3 గంటల వరకు ఒక్కొక్క పనికి చెందిన స్పెసిఫికేషనుకు రు 5—15 వంతున చెల్లించి పొందవచ్చును. ఈ సొమ్మును డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో, డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు (అపరేషన్) ఏ. పి. ఎస్. ఇ. బోర్డు, మదనపల్లి వారికి చెల్లించబడునట్లు మదనపల్లిలోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మాద్రాసు పొంది పంపవలెను. స్పెసిఫికేషనులు ఖరీదుకై మరొక విధముగా చేయుబడు చెల్లింపులు అంగీకరింపబడవు. పోస్టల్ ఆలస్యములలో ఇవి మరియొట్టి ఆలస్యములకు గాని యీ డిపార్టుమెంటు యొట్టి బాధ్యతగాని వహింపదు.

వే. అదిశేషా రెడ్డి,
డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజనీరు, (అపరేషన్),
మదనపల్లి, చిత్తూరుజిల్లా. ఫోన్: 194

ఆంధ్రకేసరికి రాష్ట్ర ప్రజల సేవాళులు

శ్రీకాకుళం, ఆగస్టు 27: ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం శతజయంతి ఉత్సవ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళంలో ప్రకాశం మునిసిపల్ ఉన్నత (మూడవ) పాఠశాలను మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస ప్రారంభించారు. మందసాలో ప్రకాశం కుష్టు ఆశ్రమానికి మంత్రి శంకుస్థాపన చేశారు. శ్రీ మల్లిపెద్ది కృష్ణమూర్తి అనే రాజేశ్వరమ్ రెండున్నర ఎకరాల భూమిని యిచ్చారు.

శ్రీకాకుళం లోఖాదీగ్రామీణ పరిశ్రమలవారు ఖాదీ వడుకు ప్రదర్శన ఏర్పాటు చేశారు.

ప్రకాశం ప్రజాసేవ

ఉన్నత పాఠశాలలో మునిసిపల్ చైర్మన్ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. హోంశాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు శ్రీ సీతారామయ్య, పుడిపెద్ది సుబ్బారావు ప్రకాశం ప్రజాసేవను ప్రసంగించారు. శ్రీ పి. వై. శాస్త్రి, శ్రీ కె. సుబ్బారావులు కూడా ప్రసంగించారు. శ్రీ జె. వి.సుబ్బారావు వందనసమర్పణ చేశారు. (స్వ.వి.)

చీరాల

ఆంధ్రకేసరి సేవాసమితివారి ఆధ్వర్యంలో ప్రకాశం శతజయంతి ఉత్సవాలు చీరాలలో జరిగాయి. శాసనమండలి సభ్యుడు, పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ వి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

రైల్వే స్టేషను ఎదురుగా లేక్రతివేదీ పార్కు వద్ద ప్రకాశం విగ్రహం నెలకొల్పడానికి నిర్ణయించారు.

స్వాతంత్ర్యయోధునికి సన్మానం

తామ్రపత్రగ్రహీత స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ గౌన్‌జేగ్‌కు సన్మానం చేశారు. తహసిల్దార్ శ్రీ జి. మల్లిఖార్జున నిర్వహించారు. శ్రీ పూటుకూరి ఉపేంద్రగుప్తా అధ్యక్షత వహించారు. శ్రీ ఆర్. శివప్రసాద్ ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

ఆది ఆంధ్ర కాలనీ

ఒంగోలు, ఆగస్టు 27: కందుకూరు తాలూకా కొండపి సమితి మహదేవపురంలో ప్రకాశం ఆది ఆంధ్ర కాలనీకి మంత్రి శ్రీమతి జయప్రద ప్రకాశం శతజయంతి సందర్భంగా ప్రారంభోత్సవం గావించారు.

బహిరంగసభకు జిల్లా కలెక్టరు శ్రీ యు. కె. రాయ్ అధ్యక్షత వహించారు.

పరిషత్ అధ్యక్షుడు శ్రీ డి. వి. రమణారెడ్డి, జి. పట్టాభిరామస్వామి చౌదరి, లు ప్రసంగించారు. 90 వేల రూపాయల వ్యయముతో 50 గృహాలు నిర్మించారు. మాజీ మంత్రి శ్రీ ఎన్. చెంచు రామానాయుడు ప్రసంగించారు.

శ్రీ టి. సి. కొండయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

కాకినాడ

కాకినాడ, ఆగస్టు 27: తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు వారి ఆధ్వర్యంలో బహిరంగసభ జరిగింది. శాసన మండలి సభ్యుడు శ్రీ రేపాళ్ళ తిరుపతిరావు అధ్యక్షత వహించారు.

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు సేవలను స్మరించి నివాళులు అర్పించారు ప్రకాశంశతజయంతిఉత్సవాలకు మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీయుతులు పైడా వెంకటనారాయణ తల్లాప్రగడ రామచంద్రరావు, పి. వి.రమణ మూర్తి (మునిసిపల్ చైర్మన్) పాలు పూడి సత్యనారాయణ, బి.వి. ఎస్. పాత్రుడు, దంటు భాస్కరరావు, కాతా జనార్దనరావు, ర్యాలి వెంకట్రావులు ప్రసంగించారు.

ప్రకాశం శిలా విగ్రహాన్ని నెలకొల్పారు. ప్రకాశం జీవిత చరిత్రను పాఠశాల విద్యార్థులకు పాఠ్య గ్రంథంగా నిర్ణయించాలన్నారు. (స్వ.వి)

బందరు

బందరు, ఆగస్టు 27: ప్రకాశం శత జయంతి ఉత్సవాల సందర్భంగా బందరు పురపాలక సంఘం కార్యాలయంలో టంగుటూరి ప్రకాశం తైలవర్ణ చిత్రాన్ని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఆవిష్కరించారు.

నిర్ణీత తేదీలోగా మంత్రులు, శాసన సభ్యులు తమ మిగులు భూములను స్వాధీన పరచ నిర్ణయించుకున్నారని మంత్రి చెప్పారు. ధనవంతులు కూడా ఈ విధానాన్ని అనుసరించవలసిందిగా కోరారు.

ప్రకాశం పంతులు ధైర్యసాహసాలకు సంబంధించిన ఘట్టాలను వివరిస్తూ వారి సేవలను మంత్రి కొనియాడారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎన్. వి. గోపాలరావు స్వాగతం చెప్పారు. ఎం. శేషాచలం కంపెనీ వారు ప్రచురించిన ప్రకాశం జీవిత చరిత్రను మంత్రి ఆవిష్కరించారు. కళాకారుడు శ్రీ జి. కోటేశ్వరరావును సత్కరించారు. పురపాలక ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రకాశం జీవితంపై వక్తృత్వ పోటీలు జరిగాయి. బహుమతులు యిచ్చారు.

శ్రీ కె. పి. మల్లిఖార్జునుడు శ్రీ నాయుడు నాగేశ్వరరావు, వి. వెంకటస్వామినాయుడులు ప్రసంగించారు.

పట్టణ కాంగ్రెసు వారి ఆధ్వర్యంలో ప్రకాశం శతజయంతి జరిగింది. రాజర్షుసన్ పేట కొండవద్ద బహిరంగ సభ జరిగింది. శ్రీ కె. పి. మల్లిఖార్జునుడు అధ్యక్షత వహించారు. లైమ్సు క్లబ్ వారు కూడా ఉత్సవాలు జరిపారు. శ్రీ పువ్వాడ శేషగిరిరావు ముఖ్య అతిథిగా వ్యవహరించారు. శ్రీ జె. హరనాథ బాబు అధ్యక్షత వహించారు. ప్రకాశం సేవలను శ్రీ వి. ధర్మారావు ప్రస్తుతించారు. యువకులు ప్రకాశం ఆదర్శాలను పాటించాలన్నారు. (స్వ.వి)

గుంటూరు

స్థానిక సుభాస్‌చంద్రబోసు సేవాసమితి కన్నావారి తోటలో ఆంధ్రకేసరి శతజయంతి సందర్భంగా సభ జరిపారు. శ్రీ బి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ త్రిపురమల్లు లక్ష్మయ్యగుప్తా స్వాగతం చెప్పారు.

శాసనసభ్యుడు శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం, శ్రీ గొరిజవోలు పాండురంగారావు, శ్రీమతి సుశీలా మహంతిలు ప్రసంగించారు.

శ్రీ ప్రకాశం గ్రంథాలయంకు శ్రీ సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ నూనె వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

రు. 15 కోట్ల వ్యయంతో గ్రామసీమలకు మంచినీటి సౌకర్యం

("స్వకీయ విలేఖరి")

నెల్లూరు, ఆగస్టు 26: 15 కోట్ల రూపాయల వ్యయంతో మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం సమకూర్చే బృహత్పథకంకు సంబంధించిన ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంకు సమర్పించిందని మునిసిపల్ పరిపాలన శాఖా మంత్రి శ్రీ ఎం. మాణిక్‌రావు పేర్కొన్నారు. ఈ కాల నిర్ణయానుసారం ఈ కార్యక్రమం అమలు జరుగుతుంది. ప్రతి జిల్లాలోను అనావృష్టి పరిస్థితిని మదింపు చేయడానికి క్యాబినెట్ మంత్రులను ముఖ్య మంత్రి పంపారని తెలిపారు. పరిస్థితిని ఎదుర్కొనడానికి వారు అధికారులతోను అనధికారులతోను చర్చిస్తారు. నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా చెన్నూరు గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకానికి మంత్రి శ్రీ మాణిక్‌రావు శంకుస్థాపన చేశారు. రు. 70 వేలు ఈ పథకానికి వ్యయం అవుతుంది. తెలంగాణాలో కూడా చెన్నులు ఉండని అక్కడివారు నీరు తెచ్చుకోవడానికి రెండు మైళ్లు వెళ్లవలసి ఉంటుందని మంత్రి చెప్పారు. ఆ గ్రామస్థులకు పీల్లనివ్వడానికి వెనుకాడుతారని చమత్కరించారు. పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి ప్రసంగించారు. అనావృష్టి ప్రాంతాలలో అధికారులు తిరుగుతున్నందుకు సంతృప్తిని వ్యక్తపరచారు.

మంచినీటి కొరత

నెల్లూరు జిల్లా యావత్తు మంచినీటి కొరతను ఎదుర్కొంటున్నదని జిల్లా కలెక్టరు శ్రీ పార్థసారథి చెప్పారు. ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపామన్నారు. జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం చురుకుగా పనిచేస్తున్నదన్నారు. గూడూరు సమితి అధ్యక్షులు శ్రీ గోపాల రెడ్డి మంత్రికి స్వాగతం చెప్పారు. (స్వ.వి.)

ఈ నెల 23 న చిత్తూరులో శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతన జరిగిన ఆంధ్రకేసరి శతజయంత్యుత్సవ సభలో జిల్లా కలెక్టరు శ్రీ ఎ. వల్లియప్పన్ ప్రసంగించారు.

తిరుపతిలో సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపనావశ్యకత

(స్వకీయ విలేఖరి)

చిత్తూరు, ఆగస్టు 27: తిరుపతి సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి గావించబడాలని స్వర్గీయ ప్రకాశంపంతులు నాంపించారని, సనాతన రాష్ట్ర ప్రభుత్వము వెంకోరదించిన సంస్కృత విశ్వవిద్యాలయమును తిరుపతిలో ఏర్పాటు చేయాలని శ్రీ అనంతశయనం అయ్యంగార్ విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం శతజయంత్యుత్సవాల సందర్భంగా మొన్న రాత్రి యిక్కడ జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం దేశవాసులకు ఎన్నో త్యాగాలు చేసారని, స్వాతంత్ర్య పోరాటములో అయన ప్రముఖపాత్ర వహించారని, అయన జీవితములో ఎన్నో కష్టాలను, ఆపదలను నిర్భయంగా, ధైర్యంగా, ఉత్సాహంగా ఎదుర్కొన్నారని, వేళము యావత్తూ అయనను జ్ఞప్తికముంచుకోవాలని శ్రీ అనంతశయనం అయ్యంగార్ అన్నారు. ప్రకాశంగారి ధైర్యము, ఔదార్యము, నిర్మొగమాటత్వము, స్వార్థరహిత సేవా నిరతి రాజకీయరంగములో అనుసరణీయములని, పేరాశ అభివృద్ధి పథకాలు ఉత్పత్తి దారుల— వినిమయదారుల సహకార సంఘాలను అయన దూరదృష్టిలో ప్రవేశపెట్టారని, ఖాదీని ప్రచారంలోకి తెచ్చారని, అవి యిప్పటికీ ఏదో ఒక రూపంలో వున్నాయని చెబుతూ ఆయనకు జోహారు అర్పించారు.

అంతకుముందు కలెక్టరు, శతజయంత్యుత్సవాల సంఘాధ్యక్షుడు అయిన శ్రీ ఎ. వల్లియప్పన్ స్వాగతం చెబుతూ, ప్రకాశం పంతులుగారికి జోహారు అర్పించారు.

ప్రకాశం పంతులుగారికి సన్నిహిత మిత్రులైన శ్రీ ఆర్. వెంకటరెడ్డి ప్రకాశం పంతులుగారిని గురించిన తమ స్మృతులను వివరించారు. ఆంధ్రకేసరి శతజయంత్యుత్సవాలను ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వమును అభినందించారు. యువతరం వారికి ప్రేరణగాను, మార్గ దర్శకంగాను ప్రకాశంగారి ఆదర్శాలను ప్రచారం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

శ్రీయుతులు డి. శ్రీనివాస అయ్యంగార్, మాలి రాధాకృష్ణయ్య గుప్త ఎస్. విశ్వనాథం కవిత భూషణం కూడా ప్రసంగించారు. శ్రీ ఎం. చంద్రశేఖర్ వందన సమర్పణ చేశారు.

శ్రీ విశ్వనాథన్ బృందం వారు ఆంధ్రపరిషత్ కొన్ని సీటలు పాడారు.

వృత్త ప్రదర్శన

ధర్మవరం, ఆగస్టు 26: స్థానిక కళాజ్యోతిలో యిటీవల మహిళా యువతి కవి కూచిపూడి నృత్యం ప్రదర్శించారు. అమె సోదరి శ్రీమతి స్వర్ణ వాద్యకచంచించారు. కూచ్చోర్ వారు యిరుప్రదిని ఉపతరీలిని సన్మానించారు. కార్యదర్శి శ్రీ ఆర్. నారాయణశాస్త్రి కుమారి కవి ప్రతిభను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

కృష్ణా జిల్లాలో

చేనేత కార్మికులకు కనీస వేతనాలు అమలు

విజయవాడ, ఆగస్టు 27: చేనేత కార్మికులకు ప్రభుత్వము నిర్ణయించిన కనీస వేతనాలను అమలుజరపాలని కృష్ణా జిల్లాలోని ప్రాథమిక నేత సహకార సంఘాలు నిర్ణయించాయి.

సహకార సంఘాల ప్రతినిధులు నిన్న ఇచ్చట శ్రీ సున్నా ఎల్లమందయ్య అధ్యక్షతన సమావేశం జరిపారు. ఒక్కొక్క మగ్గానికి ఒక్కొక్క కార్మికుడు నెలకు రు. 200లు వేతనం సంపాదించేందుకు వీలుగా వేతనాలను ప్రభుత్వము సవరించాలని, గత జులై 30న హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ చేనేత మహాసభలో మంత్రి ప్రకటించిన మేరకు చేనేత సహకారసంఘాలు నేసిన బట్టలలో 60 శాతం కొనుగోలు చేయవలసినదిగా విజయవాడలోని ఆంధ్ర ఎపెక్స్ సహకార సంఘంవారిని ఆదేశించాలని సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

చేనేత సహకార సంఘాలు చేసిన నిర్ణయం ప్రకారం 60,80,100 కౌంట్లతో 35 గజాల పడుగు ఒక్కొక్క దానికి వరుసగా రు. 6.18, రు. 5.90, రు. 5X88 అదనంగా కార్మికులకు లభిస్తాయి. అంచు పడుగు డిజైనుకు అదనంగా రు. 6, క్రాస్ బార్డర్‌కు రు. 3 లు అదనంగా చెల్లించాలని కూడా సమావేశం నిర్ణయించింది. జిల్లాలోని మాస్టర్ వీవర్లుకూడా తమ కింద పనిచేసే పనివారికి ఇదే రకంగా వేతనాలు చెల్లించాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

సమావేశంలో అన్ని సహకార సంఘాలకు చెందిన 50 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఆంధ్ర చేనేత పనివారి సహకార సంఘం డైరెక్టరు శ్రీ బి. వెంకట్రామయ్య, గుంతకట్ సంస్థ డైరెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావు, చీరాల సంస్థ డైరెక్టరు శ్రీ వై. కోటమల్లయ్య, రీజినల్ మార్కెటింగ్ అధికారి శ్రీ కె. నరసింహారావుకూడా హాజరయ్యారు.

అన్ని సహకార సంఘాలలో అంగీకరింపబడిన వేతనాలు ఇవ్వబడతాయని శ్రీ ఎల్లమందయ్య ప్రకటించారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పట్టణాలలో ఆంధ్రపత్రిక దినపత్రిక పవిత్ర వారపత్రిక మరియు ఆంధ్రలో మీ వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు సబ్ స్క్రిప్షన్ ఏజెంటు కావలెను.

ఊరు	జిల్లా
నర్సీ	— నిజామాబాద్
కోటగిరి	— "
రుద్రూరు	— "
ధర్మవరం	— "

మేనేజరు, ఆంధ్రపత్రిక.

కడప మునిసిపాలిటీ - ప్రకటన

1965 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములోని సెక్షనులు 81 (1) (బి), 114, 115, 116, 117, 118, 119 క్రింద మరియు సదరు సెక్షనుల క్రింద జారి చేయబడిన అడ్వర్టయిజుమెంటు వన్ను విధింపు నమూనా నిబంధనలకు లోబడి, కడప మునిసిపల్ యేరియాలో యీ క్రింద షెడ్యూలులో వివరించిన కట్టడ ప్రకటనము అడ్వర్ట యిజుమెంటు వన్ను నమూనాచేయుటకు మునిసిపల్ కౌన్సిలువారు తేది26—8—72 నంబర్లు 193 తీర్మానములో ఆమోదించియున్నారు. సదరు తీర్మానమ్ను ప్రకారము మునిసిపాలిటీ చట్టములోని 81 (2) వ సెక్షను ప్రకారము మునిసిపాలిటీ యోరియాలో అడ్వర్ట యిజుమెంటు వన్ను తే 1—10—72 నుండి నమూనా చేయుదలచినారు. అం చే కడప పురజనులందరికి యిందుమూలముగా తెలియజేయుట మేమనగా, సదరు వన్ను విధింపు పెక్షయినై యేవిధమైన సంపాలుగాని, ఆక్షేపణలుగాని సంపదలచుకున్నవారు యీ నోటిఫికేషన్ తేది లగాయతు ఒక నెల లోపల కమీషనరుగార్కి సంపవలెను.

షెడ్యూలు

వరుస నెం.	వివరము	సంవత్సరమునకు విధింప నుద్దేశించిన వన్ను రేటు.
1.	భూమిమీద, ఇండ్లు, భవనముల మీద, బోర్డుల మీద, ప్రేమ పైన స్తంభముల మీద కట్టడముల వగైరాల మీద డిపాలంకరణ కాని ప్రకటనలకు.	రు. పై.
	(ఏ) ఒక చ. మీటరు పరిమాణము లోపు .

రాష్ట్రంలో దుర్భిక్ష నివారణకు రు. 18 కోట్లు కేంద్ర సహాయం

ఫక్రుద్దీన్ ప్రకటన: నీటి పారుదలకు రు. 8 కోట్లు, ఇతర సహాయ చర్యలకు రు. 10 కోట్లు కేటాయింపు

హైదరాబాద్, ఆగస్టు 28

ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్షపరిస్థితులను ఎదుర్కొనటానికి కేంద్ర ఆహార వ్యవసాయమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ నిన్న 18 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.

దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొనటానికై 28 కోట్ల రూపాయలు అవసరమని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖద్వారా విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, వ్యవసాయ మంత్రితోనూ, రాష్ట్ర అధికారులతోను సమకూర్చబడుతుందని రాష్ట్ర అధికారులు తమతో చెప్పినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

శ్రీ ఫక్రుద్దీన్

ఇదివరకే 13 కోట్ల రూపాయల్లు ఖర్చు కాగల మరికొన్ని పథకాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం సమర్పించినట్లు ఆయన తెలిపారు. కొత్తలకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక ఋణాల అవసరాలకు వారు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక అవుషధాలు మొదలైనవి కొనుగోలుకు యీ మొత్తం కోరబడినట్లు ఆయన పేర్కొంటూ, రాష్ట్ర ప్రభుత్వం కోరిన మొత్తంలో రూ. 10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మొత్తం ఖర్చును తాము పరిశీలించిన తరువాత మిగిలిన సొమ్మును మంజూరు చేసే విషయం ఆలోచించగలమని కూడా కేంద్రమంత్రి వివరించారు.

ఆహార ధాన్యాల పరిస్థితి గురించి ఆయన చెబుతూ రాష్ట్రంలో మేలిరకం బియ్యం అందుబాటులో ఉన్నాయనీ, ముతక బియ్యమే అవసరమని అన్నారు. బియ్యం, గోధుమ నిల్వల విషయంలో ఎటువంటి యిబ్బంది లేదు. ఆహార ధాన్యం రవాణా విషయంలోనే యిబ్బంది వున్నది, అని ఆయన అంటూ తాము ఢిల్లీ వెళ్ళగానే యీ విషయమై రైల్వేమంత్రితో చర్చలు జరుపుతామని కేంద్రమంత్రి ప్రకటించారు.

ఎరువుల గురించి ఆయన చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం కోర్కెలను పరిశీలించగలమనీ, యిదివరకు చేసిన వాగ్దానాల మేరకు సరఫరాలు చేయగలమని శ్రీ ఫక్రుద్దీన్ వివరించారు.

కేంద్ర ఆహార సహాయ మంత్రి శ్రీ షిండే వచ్చి వెళ్లిన తరువాత, ఇప్పటి వరకు రాష్ట్రంలో వర్షాలు లేనందున ఇక్కడ పరిస్థితి గురించి పునరాలోచన జరుపవలసి వచ్చింది. ఈ నెలలో వర్షాలు కురిసిన ఇతర రాష్ట్రాలలో పరిస్థితికీ,ఇక్కడి పరిస్థితికీ ఎంతో తేడా ఉన్నది. ఖరీఫ్ పంటలో వీలైనంత ఎక్కువ మొత్తాన్ని రక్షించటమే తమ లక్ష్యం అని శ్రీ ఫక్రుద్దీన్ అన్నారు. రాబోయే కాలంలో ఎక్కువ ఉత్పత్తి చేయటం ద్వారా ఖరీఫ్ పంటలో సంభవించిన నష్టాన్ని పూరించుకొనవచ్చునన్న ఆశాభావాన్ని ఆయన అన్నారు.

రాబోయే కాలంలోగా రాష్ట్రంలో పప్పుధాన్యాల ఉత్పత్తికి ప్రయత్నం చేయవలసిందిగా కేంద్రం మంత్రి సలహా ఇచ్చారు.

రైతులకు కావలసిన వరుకులు సరఫరా చేసి, పీచిపారుదల సౌకర్యాలు పెంపొందిస్తే లక్ష్యాన్ని సాధించడానికి వీలున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తమకు హామీ ఇవ్వాలని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

రాబోయే కాలంలోగా నీటి సౌకర్యాలకు కావలసిన సౌకర్యాలన్నింటిని కేంద్రం మంజూరు చేస్తుందని కూడా ఆయన హామీ ఇచ్చారు. అయితే ఈ ఖర్చు ప్రణాళిక ఖర్చులో చేర్చరాదన్న షరతు మీటుకు ఉన్నదని ఆయన స్పష్టం చేశారు.

విజయవాడలో ప్రభుత్వ కళాశాల అభివృద్ధి

విద్యామంత్రికి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 28 : విజయవాడలోని యస్. ఆర్. ఆర్. అండ్ సి. వి. ఆర్. ప్రభుత్వ కళాశాల అభివృద్ధిపట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపించనందుకు అభ్యుదయ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తిని కలసికొని తమ ఆందోళనను వ్యక్తపరచారు.

ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి కొన్ని సూచనలు చేస్తూ శ్రీ చంద్రశేఖర్ విద్యామంత్రికి ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు.

చాలా తరగతులు ఇంకను సరియైన సౌకర్యములు లేని పూరిపాకలలో నిర్వహింపబడుచున్నవి. తరచు లక్షల్రూపాయలు కూడ సంతరిమ్తున్నాయి. అందు వలన విద్యార్థులు, ఉపన్యాసకులు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారు. కావున ప్రభుత్వం మంజూరు చేసిన గ్రాంటులోను, మరియు పాత మేనేజిమెంటు వారి డిపజిట్టులోను వెంటనే భవనములు కట్టించాలని వారు విద్యామంత్రిని కోరారు.

గాంధీజీ మున్సిపల్ హయ్యర్ సెకండరీ స్కూలులో జూనియర్ కాలేజీని ప్రారంభించి, ప్రభుత్వ కళాశాలలోని ఇంటర్మీడియట్ తరగతులను ఆ జూనియర్ కాలేజీలోనికి తరలించాలని విజ్ఞప్తి చేశారు.

అప్పుడు ప్రభుత్వ కళాశాలలో లభించే పసితికి పి. జి. కోర్సులను ప్రారంభించుటకు ఉపయోగించాలని మంత్రిని శ్రీ చంద్రశేఖర్ కోరారు. విజయవాడలోని ప్రభుత్వ కళాశాలను అన్ని విధాల అభివృద్ధి పరచి విజయవాడ ప్రాంతపు బలహీన వర్గాల విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడవలసిందిగా మంత్రిని శ్రీ చంద్రశేఖర్ కోరారు. సమస్యల పరిశీలనకు మంత్రి హామీనిచ్చారు.

వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక వ్యవస్థ: డి. పి. ధర్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం కాలనిర్ణయంగల కార్యక్రమాలను రూపొందించడానికి, అవి అమలు జరిగేలా చూడడానికి ప్రత్యేక అధికార వ్యవస్థను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధర్ సూచించారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల అమలులోనే మనం విఫలం అవుతున్నామని ఆయన మొన్న ఇక్కడ వెనుకబడిన జిల్లాల గోష్ఠిలో చెప్పారు.

ప్రత్యేక అధికార వ్యవస్థ ఏర్పాటుకు నెలరోజులలోగా ఒక ముసాయిదా తయారు చేయవలసిందని ఆయన జాతీయ వ్యవసాయ కమిషన్ అధ్యక్షుడు శ్రీ నాథూరామ్‌మిర్దాను కోరగా శ్రీ మిర్దా అందుకు అంగీకరించారు. ఆ అధికార వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఆమోదయోగ్యంగా వుండాలని, ముసాయిదా తయారీకి రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతును, సహకారాన్ని ఇవ్వాలని ఆయన కోరారు. అలాంటి అధికార వ్యవస్థ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం సాధించడానికి ప్రణాళికా సంఘం ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు.

వెనుకబడిన ప్రాంతాలకు కేంద్రం జరిపే చేటాయింపులు ఆ ప్రాంతాలలో కొన్ని అభివృద్ధి పథకాలకోసం జరగాలన్న మాచరకు శ్రీ ధర్ అంగీకరించారు. వెనుకబడిన ప్రాంతాల కోసం కేంద్రం యిచ్చే సహాయాన్ని, త్వరితగతిన పనులు జరగడం అన్న పేరుతో అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వాలుఖర్చుపెడుతున్నాయని గోష్ఠిలో పాల్గొన్నవారు చెప్పారు.

అభివృద్ధి కృషికి జిల్లా అనేది ప్రాతిపదికగా వుండాలని శ్రీ ధర్ పేర్కొన్నారు. ప్రస్తుతం అన్ని శాఖలు విడివిడిగా ప్రణాళికలు రూపొందించడం వాటిని రాష్ట్ర ప్రణాళికలో చేర్చడం జరుగుతున్నది.

కేంద్ర ప్రభుత్వం ఎన్నో ప్రత్యేకాలను సమకూర్చినప్పటికీ పారిశ్రామికులు వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు నెలకొల్పడానికి విరక్తంగా వుండడానికి కారణం రోడ్లు, విద్యుచ్ఛక్తివంటి ప్రధానానవసరాల కొరతయేనని, ఈ ప్రధానావసరాల కల్పన రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక సంఘం బాధ్యత అని ఆయన అన్నారు.

వెనుకబడిన ప్రాంతాలలో పరిపాలనా యంత్రాంగం అభివృద్ధి ప్రణాళిక అమలుకు తగినంత శక్తివంతంగా లేదని గోష్ఠిలో పాల్గొన్నవారు చేసిన వ్యాఖ్యలతో ఆయన పూర్తిగా ఏకీభవించారు. అభివృద్ధి చేయబడిన ఈ ప్రాంతాలలో అధ్యక్షత్వం అధికారులు అనునిత్యం పర్యవేక్షణ చేయవలసియున్నదని తెలిపారు.

ఏదారుల అభివృద్ధికి అయ్యవలసిన ప్రణాళికలు ప్రత్యేక నిధులు సమకూర్చబడతాయని శ్రీ ధర్ తెలిపారు. తోటలు, పశు సంవర్ధన, అటవీ సంపద వినియోగం పెంపొందించడమే కొండ ప్రాంతాల అభివృద్ధికి మార్గమని ఆయన తెలిపారు.

జాతీయ బ్యాంకుల పరపతి సౌకర్యాలు

మద్రాసు సభలో శ్రీ చవాన్ విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 28 : జాతీయ బ్యాంకులనుంచి సులభంగా లభ్యమయ్యే పరపతి సౌకర్యాల గురించి స్వయం ఉపాధి పట్ల శ్రద్ధ ఉన్న దుర్బలవర్గాలవారికి తెలియపరచవలసిందిగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్నిక్కడ స్వచ్ఛంద కార్యకర్తలను కోరారు.

బ్యాంకుల జాతీయీకరణ లక్ష్యం నెరవేరడానికి ఇలాంటి ఉద్యమం దోహదిస్తుందని ఆయన అన్నారు. స్వయం ఉపాధిదారులయిన 16 మందికి ఇండియన్ బ్యాంకు జారీచేసిన చెక్కులను శ్రీ చవాన్ నేడు వారికి ప్రదానం చేశారు.

ఇండియన్ బ్యాంకునుంచి ఈ ఋణం పొందినవారిలో ఒక ఆంధ్రుడు కూడా ఉన్నాడు. అతడు ప్లాస్టిక్ సంచులను, కొవ్వొత్తులను తయారుచేస్తాడు. పండ్ల పొడి, రబ్బర్‌స్టాంపులు ఇంటి దగ్గర తయారుచేసే ఒక గృహిణి కూడా నేడు క్కులు అందుకున్నవారిలో ఉన్నారు.

మందుగుండు గోళాలు పేలి యిద్దరి మరణం

మాస్కో, ఆగస్టు 28 : సోవియెట్ యూనియన్‌లో పది రోజులపాటు వర్యటించడానికి నిన్న ఇక్కడకు వచ్చిన భారత నౌకాదళాధిపతి అడ్మిరల్ ఎస్. ఎం. నందా నల్ల సముద్ర తీరంలోను, లెనిన్‌గ్రాడ్‌లోను ఉన్న సోవియెట్ నౌకా కేంద్రాలను సందర్శిస్తారు. సోవియెట్ నౌకాదళాధిపతి అడ్మిరల్ సెర్గీగోర్కోవ్‌తో మంతనాలు జరుపుతారు.

బాలసోర్, ఆగస్టు 28 : చాందిపూర్ పట్టణంలో సముద్రం ఒడ్డున రెండు మందుగుండు గోళాలు కనబడితే వాటిని తీసుకువచ్చి యిద్దరు అవి పేలిన పలితంగా మరణించారు.

నిషేధ ప్రాంతంలోకి వీరు వెళ్లారని, గోళాలను చేతులుపట్టుకుని వాటిపండి, రాళ్ళ ఇక్కడి వేదుచేయాలని వారు ప్రయత్నించగా అవి పేలి మరణించారని తెలుస్తున్నది.

భుట్టోతో చర్చకు చైనా ఉపమంత్రి పాక్ రాక

రావల్పిండి, ఆగస్టు 28 : భారత ఉపఖండంలో తాజా పరిణామాలన్నీ పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టోతో చర్చలు జరుపుటానికి చైనా విదేశాంగ మంత్రి శ్రీ చియోకువాన్‌హువా సోమవారంనాడు యిక్కడకు వస్తున్నారు. అయన పాకిస్తాన్‌లో 2 రోజులు అధికార పర్యటన జరుపుతారు.

శ్రీ చియో వెంట చైనా విదేశాంగశాఖకు చెందిన అయిదుగురు అధికారులు వస్తున్నారని పిండి బ్యాంకాక్ నుంచి చైనా మంత్రి అధ్యక్షత జరిపిన చర్చలు గురించి, భారత, పాకిస్తాన్ సంబంధాలలో తాజా పరిణామాలను గురించి శ్రీ అహ్మద్ చైనా మంత్రికి వివరిస్తారట.

బంగ్లాదేశ్‌కు సమీపంలో స్వాతంత్ర్యం లభించకుండా చైనా వీటో ప్రయోగం వలన ఏర్పడిన పరిణామాలను గురించి శ్రీ అజీజుఅహ్మద్ మంగళవారం రావల్పిండికి వస్తారు. న్యూఢిల్లీలో ఆయన జరిపిన చర్చలు గురించి, భారత, పాకిస్తాన్ సంబంధాలలో తాజా పరిణామాలను గురించి శ్రీ అహ్మద్ చైనా మంత్రికి వివరిస్తారట.

భారత అధికారులతో చర్చలు జరిపిన తరువాత పాకిస్తాన్ విదేశాంగ ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజుఅహ్మద్ మంగళవారం రావల్పిండికి వస్తారు. న్యూఢిల్లీలో ఆయన జరిపిన చర్చలు గురించి, భారత, పాకిస్తాన్ సంబంధాలలో తాజా పరిణామాలను గురించి శ్రీ అహ్మద్ చైనా మంత్రికి వివరిస్తారట.

బంగ్లాదేశ్‌కు సమీపంలో స్వాతంత్ర్యం లభించకుండా చైనా వీటో ప్రయోగం వలన ఏర్పడిన పరిణామాలను గురించ

గంటల పంచాంగం

శ్రీ పరీధావినామ సం. శ్రావణ బ. పంచమి : 1972వ సం. ఆగస్టు 29 మంగళవారం సూర్యోదయం : బ. పంచమి : ప. 12.14, అశ్విని ప. 1.34, వర్జ్యం : ఉ. 9.54 మొదలు 11.21 వరకు. రా. 10.29 మొదలు 11.58 వరకు.

1972వ సం. ఆగస్టు 30 బుధవారం సూర్యోదయం : బ. షష్ఠి : ప. 9.44, భరణి : ప. 11.51, వర్జ్యం : రా. 11.04 మొదలు 12.34 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరివర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకువిడి
పరాయణము పరమ ధర్మపథములెక్కెన్
(మహాభారతము)

శ్రీ పరీధావినామ సం. శ్రావణ బ. పంచమి
మంగళ వారం

రు. 18 కోట్లు

—:o:—

ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష పరిస్థితిని విదుర్కొనడానికి రాష్ట్ర ప్రభుత్వం 28 కోట్ల రూపాయలు కోరిందని, అందులో 18 కోట్ల రూపాయలు తక్షణం మంజూరు చేయబడుతున్నాయని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ తెలియజేశారు.

రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నదాన్నిబట్టి 19 జిల్లాలలో అనావృష్టి పరిస్థితి అత్యంతము విపరీతంగా ఉంది. వర్షాలు పడితే ఈ పరిస్థితి కొంత తగ్గేమోగాని, ఆ వర్షాలు ఇంతవరకు పడలేదు. కేంద్ర మంత్రి గూడా ఆంధ్ర ప్రదేశ్‌లో పరిస్థితి విపరీతమైన ఆందోళనకరంగా ఉన్నదని అంగీకరిస్తూనే ఉన్నారు. అటువంటి సందర్భంలో సహాయ కార్యక్రమాలకు 18 కోట్లు మంజూరు చేయడం అంటే, జిల్లాకు ఒక కోటి రూపాయలు చొప్పున పడుతుంది. అనావృష్టివల్ల వాటిల్లిన నష్టాన్ని దృష్టిలో పెట్టుకుచూస్తే, ఈ సహాయం అంత చెప్పుకోతగిన పద్ధతిలో లేదు.

ఈలోగా రాష్ట్రంలో పరిస్థితి నానాటికీ తీవ్రం అవుతున్నది. పంటలు పోయి, మంచి నీళ్లు కూడా కరువై జనం బాధ పడుతున్నారు. అయినా ఆలోచనలు జరుపుతున్న తీరు చూస్తే లాంఛనప్రాయంగా నోరూరించి శాశ్వత స్థాయి కార్యక్రమాలు రూపితో రుగుతున్నట్లు కన్పించడం లేదు ఇన్ని అనావృష్టులను ఎదుర్కొనవలసి వచ్చిన తర్వాత అయినా, అటువంటి శాశ్వత స్థాయి కార్యక్రమా థోరణిలో లోచనలు జరగడం అవసరం అనిపిస్తున్నది.

ఇప్పుడు ఈ పరిస్థితిలో దేశంలో తి న్ని ఆహార ధాన్యాలు టన్నులా లేవా, ముతక ధాన్యాలు లభ్యం అవుతున్నాయా లేదా అన్నది సమస్య కాదు అదే విధంగా బట్వాడా విషయం కూడా పెద్ద విషయం కాదు. పెద్ద విషయం ఒక్కటే ఈ దీర్ఘ అనావృష్టి సంభవం వలన కనీస వసరాలను కొనుక్కోగల స్థితిలో సామాన్య ప్రజలు ఉన్నారా అన్నదే.

ఆంధ్రప్రదేశ్‌లో పతి అనావృష్టి సమయంలోను ఎదురయ్యే సమస్య ఒక్కటే. అది నిత్యావసర వస్తువులు కొనుక్కోగల కొను గోలు శక్తి సామాన్య జనంలో లోపించిపోవడం. కాబట్టి ఇప్పుడు ఈ తీవ్ర పరిస్థితిలో ఆ విషయాన్ని గురించి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది.

అందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణులలో ఉపాధి కల్పనకు 50 కోట్ల రూపాయల సహాయం కావాలని కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌ను కోరింది. ఉపాధికల్పన కార్యక్రమాలు ముమ్మరంగా జరగనిపక్షంలో ఎంత మొత్తంలో ఆహార ధాన్యాలు పరఫరా చేసినా ప్రయోజనం ఉండదు. ఈ విషయం ముఖ్యంగా ఆలోచించవలసి ఉంది. అంతేగాక పశుగ్రాసం మొదలైన సమస్యలు ఇంకా అనేకం ఉన్నాయి. కొన్ని చోట్ల అనావృష్టికి తట్టుకోలేక జనం ఇతర ప్రాంతాలకు వలస పోతున్నట్లు కూడా వార్తలు వస్తున్నాయి.

ఈ అనావృష్టి ఈ స్థాయిలో బాగా పంటలు పండే రాష్ట్రంలో ఏర్పడ్డప్పుడు—ఇది అల్ప కార్యక్రమాలతో తీరదు. ఈ స్థితిని నివారించడానికి శాశ్వత స్థాయి కార్యక్రమాలు అవసరం. వానిని గురించి కనీసం ఇప్పటి నుంచైనా ఆలోచించవలసి ఉంటుంది. పూర్వం రాష్ట్రంలో ఒక మూల అనావృష్టి ఉంటే ఇంకో మూల వర్షాలు పడటం ఉండేది. ఇప్పుడు రాష్ట్రం అగతటా అనావృష్టి ఆవరించి ఉంది ఒకటి రెండు తడవలుగా ఇది ఇట్లా జరుగుతున్నది కనుకనే ఇక్కడ శాశ్వత స్థాయి కార్యక్రమాలు అవసరం అవుతున్నాయి. రాష్ట్ర పణాళికలలోను, కేంద్ర పణాళికలలోను కూడా ఈ రకం కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వవలసిన స్థితి కూడా ఏర్పడింది. పణాళికలు అన్నవి ప్రజల దైన్యాన్ని తీర్చి అభివృద్ధిని వారి సమ్ముఖానికి తెచ్చేవిగా ఉండాలి మరి మంచినీటికి కూడా కరువు ఏర్పడుతున్న పరిస్థితిలో అభివృద్ధిని గురించి ప్రజలకు ఎటువంటి అభిప్రాయం ఏర్పడుతుందో అధికార స్థానాలలో ఉన్నవారు గమనించవలసి ఉంది.

—:o:—

ఉపఖండంలో ఉద్రిక్తత చైనా లక్ష్యం

మండలిలో వీటోపై బంగ్లా విదేశాంగమంత్రి వ్యాఖ్య

కలకత్తా, ఆగస్టు, 28: ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్ ప్రవేశాన్ని నిరోధించడానికి భద్రతా మండలిలో చైనా వీటోను ప్రయోగించడంతో "ఈ ఉపఖండంలో ఉద్రిక్తత, సంఘర్షణ నిరంతరం కొనసాగాలన్న చైనా ఉద్దేశ్యం స్పష్టమైంది"ని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుస్‌సమద్ నిన్న యిక్కడ పునరుద్ఘాటించారు.

ఢిల్లీ మీదుగా బాగ్దాద్ వెళ్లడానికి బయలుదేరిన శ్రీ సమద్ నిన్న యిక్కడ విమానాశ్రయంలో కొద్ది సేపు ఆగారు. విమోచన పోరాట కాలంలో పాకిస్తాన్ సాగించిన జన హత్యలు, ఆర్థిక సంబంధమైన నిర్వహణం దను బలవిస్తున్న చైనా, సార్వభౌమత్వ ప్రతిపత్తి గల దేశంగా బంగ్లాదేశ్ ఆవిర్భవించిన తర్వాత తన విధానం మారుకుంటుందని విశ్వసించామని ఆయన పేర్కొన్నారు.

కాని చైనా ఒక పొరుగు దేశం సమితిలో సభ్యత్వం పొందకుండా నిరోధించడానికి పూనుకున్నదని, ఆయన అన్నారు.

బంగ్లాదేశ్‌లో విదేశీ సేనలున్నాయని చైనా చేసిన వాదన పూర్తిగా నిరాధారమని, యిప్పుడు బంగ్లాదేశ్‌లో ఒక్క విదేశీ సైనికుడు కూడా లేడని, ఆయన స్పష్టం చేశారు.

సమితి సర్వప్రతినిధి సభలో బంగ్లాదేశ్ విజ్ఞప్తిని బలపర్చే దేశాలు చాలా వున్నాయని ఆయన తెలిపారు. ప్రపంచ దేశాలలో తమ దేశం త్వరలోనే తనకు హక్కు గల స్థానాన్ని సంపాదించుకోగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ సమద్ నిన్న రాత్రి ఢిల్లీ చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు విదేశస్వదేశవాసుల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ స్వాగత మిచ్చారు.

శ్రీ సమద్ ఇరాక్ ప్రభుత్వ ఆహ్వానంపై బాగ్దాద్ వెడుతున్నారు.

—:o:—

కాకినాడలో కొత్త జూనియర్ కళాశాల

కాకినాడ, ఆగస్టు 28 : పి. వి. ఆర్. ధర్మ సంస్థ యాజమాన్యం వారు రాబోయే 1972—73 లో జూనియర్ కళాశాల ప్రారంభించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతించింది. సెప్టెంబరు రెండవ వారంలో తరగతులు ప్రారంభం అవుతాయి.

(స్వ. వి.)

1972-73 కేంద్ర బడ్జెట్లపై ఒక పరిశీలన

ఎన్. ఎ. పల్కీవాలా

గత సంవత్సరం బడ్జెట్‌ను కుంగదీసిన బడ్జెట్‌గా అన్ని తరహాలవారు విమర్శించారు. ఈ సంవత్సరపు బడ్జెట్‌పై అంత విస్తృతమైన విమర్శ లేకపోయినప్పటికీ, మార్పుదానికి మరొక మార్గమేమీ లేదుగనుక చేయగలిగిందేమీ లేదనే ప్రజామనస్తత్వాన్ని మాత్రమే ఈ పద్దులు స్పష్టపరుత్తుంది. గత సంవత్సరంతో పోల్చి చూస్తే ఈ సంవత్సరం ఒక్క విషయంలో కూడా వినులుబాటు లభించలేదు. పైపెచ్చు కొత్తపన్నులు విధించబడ్డాయి. పోయిన బడ్జెట్టుకు ఈ బడ్జెట్టుకు మధ్యకాలంలో రమారమి 500 కోట్ల మొత్తానికి ఈ కొత్త పన్నులు వేయబడ్డాయి. సంవత్సరం పొడవునా వేయబడిన ఈ పన్నులు కొనసాగించబడుతూనే వున్నాయి. దీనికితోడు ఈ ఏటి బడ్జెట్‌లో 183 కోట్లు మూతన ఆదనపు పన్నులు వేయబడినాయి. వ్యక్తుల భవిష్యత్తుపై ఇవి నల్లగీతలు. ఎందుకంటే మునుముందు భార్యా భర్తల ఆదాయాలను ఏకీకరణ చేయడాని ఇవి దారితీస్తాయి.

సమస్యల బరువు

బంగ్లాదేశ్, రక్షణ సమస్యల బరువును ఎవరైనా గుర్తించగలరు. ఆర్థికాభివృద్ధిని హేతుబద్ధం చేయడం నిమిత్తం రాజకీయ స్థిరత్వం ఇప్పుడు భారతదేశానికి లభ్యమైనంతగా ఏ ప్రజాస్వామిక వ్యవస్థకైనా లభ్యం గావడం అరుదైన విషయం. అధికారవర్గానికి పార్లమెంటులోనూ రాష్ట్ర శాసనసభలలోనూ బ్రహ్మాండమైన మెజారిటీ లభ్యమైంది. విజయానంతరం దేశం యావత్తూ, ఆ మత్తులోనే ఏకమైంది. ప్రజల నైతిక స్థాయిలో మహత్తరమైన తిరుగుబాటు ప్రవేశించింది. సంతోష శుభసూచకాలు సంభవించిన సంవత్సరంలో జాతి అభివృద్ధికి పాదులు లేనంత లక్ష్యాలను చూడగలుట్లు ప్రజలకుండ్లు తెరిచించవలసింది ఈ సంవత్సర బడ్జెటు. తద్విరుద్ధంగా ఈ ఏటి బడ్జెటు అనూహ్యమైన మామూలు మార్గం నైపుకే నడక సాగించింది.

వ్యక్తిగత పన్నులపెట్టు, ప్రపంచంలోకెల్లా అతిభారమైనవి. దీనికితోడుగా సంతకపన్ను భారాన్ని కట్టుదిట్టంగా వసూలు చేయడానికి నిర్ణయించబడింది. అయినా ఇప్పటికీ భారత దేశంలో ఏవరైనా భాగ్యవంతుడు కావచ్చు దానికి సమర్థనంతో అభివృద్ధిపథ క్రమంతో సాధన ప్రవృత్తి చూపగల ప్రదర్శించడంతో సరబంధంలేదు. అయిదు తరగతులకు చెందిన ఈ విమోచన సంపన్నులు ఎవరెవరు—పన్నులు ఎగవేసేవారు, బ్లాక్‌మార్కెట్ దారులు, సహకార సంస్థలు నిర్వహించేవారు, సుసంపన్న వ్యవసాయకులు, విజయదుందుభులు ప్రోగించే రాజకీయవాదులు, ముకుళిత అర్థికమంత్రిత్వశాఖలోని మొఖం చెల్లని మానవులు పేదల జీవనప్రమాణాల స్థాయిని పెంపొందించడానికి దారుణమైన ప్రత్యక్ష పన్నులు సాధించేదేమీలేదని పాఠం నేర్చుకోలేక పోయారు. ఆ ప్రత్యక్ష పన్ను భాగ్యవంతులు ఎగనామం పెట్టడం, వారే బుద్ధిమంతులుగా చెలామణి కావడం జరుగుతున్నది.

గుర్తించబడిన దానికంటే హెచ్చుగా కార్పొరేటు సెక్టారు ఎక్కువ నష్టానికి గురవుతున్నది. ప్రాధాన్యత పొందిన పరిశ్రమలకు అభ్యసువుతున్న మినహాయింపు రద్దుచేయడంతో పైపెచ్చు 5శాతం సర్‌చార్జి వేయడంతో, 1970 లో ప్రయారిటీ పరిశ్రమలపై విధించబడినవన్ను 50.6 శాతం ఇప్పుడు 57.75కు పెరిగిపోయింది. ఈ పెంపుదల ఏ విధంగానూ సమర్థనీయంకాదు. 10 సంవత్సరాల క్రితం కార్పొరేట్ పాదులు 5½ శాతానికి పడిపోయింది. అయితే డివిడెండ్ పంపిణీ సొమ్ముల్లో మార్పేమీలేదు. తన మధ్యంత పరిశీలనలో ప్లానింగ్ కమిషన్ ఎంతో విజ్ఞతతో ఇలా చెప్పింది. "కార్పొరేటుసెక్టార్ యొక్క విస్తృతి, దానివలన హేతుబద్ధమైన లాభార్జన, మరొకొత్త పాదులు (ప్రయోజనాన్ని సాధించింది". మరొక అంశాన్ని తీసుకుందాం. 1974 నుంచి అభివృద్ధి రిబేటు రద్దు చేయబడుతున్నది. దీనిద్వారా హేతుబద్ధంగా బోధపడుతున్నదేమంటే ఈ బడ్జెట్ వ్యక్తిరంగాన్నిపెరగనీయకుండా నిరోధించుటే తెరచాటు భాగవతంగా వుంది. వ్యక్తిరంగం కొంతమేరకైనా పాదులను చేబట్టడం సాధ్యంకాకుండాచేస్తుంది. అట్టిదేదైనా వుంటే ప్రభుత్వ యాజమాన్యసంస్థలకు పెట్టుబడి క్రింద తీసుకునేందుకు వత్తిడి చేస్తుంది. కొన్ని సందర్భాలలో వ్యక్తిరంగ నిర్వహణకు తిరిగి కొత్త యాంత్రిక వస్తువుల మార్పిడి కొరకు వున్న ద్రవ్యం కూడా తర్కించబడానే వత్తిడికి దారితీస్తుంది.

ప్లానింగ్ కమిషన్ సూచనలు

ఈ విధంగా బడ్జెట్ ప్రతిపాదనలు ప్రణాళికా సంఘం మధ్యంతర పరిశీలనకు అనుగుణ్యంగా లేవు. ప్లానింగ్ కమిషన్ చతుర్థ ప్రణాళికలోని శేషకాలంలో పారిశ్రామిక అభివృద్ధివలన బహుళప్రయోజనా లుండగలవని కూడ చెప్పింది. ప్రభుత్వానికి భారీ ఆర్థిక వనరులను చేకూర్చగలవని, ఉద్యోగ అవకాశాలను విస్తృత పర్చగలవని, ధరల స్థిరీకరణనిర్వాహణకు తోడ్పడగలదనిసూ చించింది ప్లానింగ్ కమిషన్. ఈ ఏడు పర్చిన ప్రత్యాహాలు కలిగించితే కార్పొరేటు సెక్టారులో 27 శాతం అభివృద్ధిని సాధించవన్ను. అది 930 కోట్ల రూపాయలు ఆదనపు సాంవత్సరిక రెవిన్యూను ఒక్క కేంద్రప్రభుత్వానికి సమకూర్చగలదు. రాష్ట్ర ప్రభుత్వాల రెవిన్యూలకు బ్రహ్మాండంగా సహకారం లభిస్తుంది.

ప్రయారిటీ పరిశ్రమలకు రిలీఫ్ తొలగించడం ద్వారా 6 కోట్ల రూపాయలు బడ్జెట్‌కు చేరుతుందని, 2వ్వర నుంచి 5శాతంవరకు సర్‌చార్జిని పెంచినందువలన 12 కోట్ల రూపాయల ఆదాయం రాగలదని బడ్జెట్ ప్రతిపాదన. కేంద్రం—కేంద్రంచే ప్రతిపాదింపగబడిన ప్రణాళికా పథకాల క్రింద ప్రస్తుతం సంవత్సరంతో పోల్చి చూస్తే రాబోయే సంవత్సరంలో 332 కోట్లమేరకు అభివృద్ధి పుంటుందని ఆశించబడింది. కార్పొరేటు సెక్టారుపై ఆదనపు బరువు విధించే దానికంటే ప్రణాళికా పథకాలలో 18 కోట్లు కోత పెట్టుకోవడం చాల తెలివైన పని అయ్యేది. బంగ్లాదేశ్ పట్ల మానవ్యతా దృష్టి మనం కాలంలో విజ్ఞతతో వ్యవహరించాల్సిన విధానమే స్వీకరించాం. వారికి సహాయపడే నిమిత్తం మనం 00 కోట్ల రూపాయల మేరకు ఒప్పందమయ్యాం. ఈ బడ్జెట్ సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి మన పారిశ్రామిక వ్యవస్థకు ఒక సూక్ష్మభాగం మేరకు అవగాహన తో మాడిన సహకారం అందించిన్నయితే, మన ఆర్థికాభ్యుదయ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం సృష్టిజరిగి వుండేది.

ఇక పన్ను ఎగవేత సమస్యవుంది. దీనిపై ఆర్థికమంత్రి పోకడ స్వయంగానే వుంది.పన్ను ఎగవేత అనేది మన ప్రజా జీవితాన్ని, పౌర పరిపాలనా వ్యవస్థను అంచాలద్వారా ధ్వంసం చేస్తుందనే సత్యాన్ని నవ్యంగా అనగానాహనుకోలేదు. అంతేగాక అది ప్రజాస్వామిక వ్యవస్థను విషతుల్యం చేస్తున్నది. ఎన్నికల కాలంలో రాజకీయ పార్టీలు ఆర్థికసహకారం చేయడానికి ఈ పన్ను ఎగవేతే ఒక కల్పవృక్షంగా ఉపయోగిస్తున్నది. ప్రతి రాజకీయ పార్టీ దానికి అభ్యర్థమైన నిధుల భోగట్టాను విధివిహితంగా బహిర్గతం చేయడానికి అనుగుణ్యమైన ఒక చట్టం చేయబడాలి. ముఖ్యంగా ధనరూపేణాలభించిన చందాల విషయంలో అచట్టం వుండాలి.వాస్తవాలను బహిర్గతం చేయకపోవడం పన్ను ఎగవేత దారులకున్నంత కటినమైన శిక్షార్హమైన నేరాలటీలు బనాయించాలి.

విచిత్ర న్యాయం

ఇక వ్యవసాయరంగానికి సంబంధించి బడ్జెట్ విచిత్రమైన సామాజికన్యాయాన్ని ప్రదర్శిస్తుంది. వ్యవసాయం పైవుంచి జాతియాదాయం సాలుకు దాదాపు 16000 కోట్ల రూపాయలు. వ్యవసాయేతర రంగం నుంచి వచ్చే మొత్తం జాతీయ ఆదాయం అంతే మొత్తం వుంది. అని రాష్ట్రాలు వసూలుచేసే వ్యవసాయ ఆదాయపు పన్ను పడుతున్న పన్ను భారం సంవత్సరంలో 13 కోట్లు, వ్యవసాయేతర ఆదాయంపైరు. 1060 కోట్లు. మన చర్చలో భూమి శిస్తును వ్యవసాయ ఆదాయపు పన్నుకు చేర్చవలసినదికాదని మినహాయిస్తున్నాం.అయినా యావత్తు దేశంలో వసూలు చేస్తున్న భూశిస్తు రు. 120 కోట్లేనని తెలుసుకోవాలి. గత సంవత్సర బడ్జెట్ క్రింద రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు రెవిన్యూపరుక్రింద సహాయక గ్రాంట్లుగా యివ్వబడ్డాయి ప్రభుత్వం ఇచ్చినది 783 కోట్లు. ఈ గ్రాంటులను తగ్గించేదానికి బదులు ఎంతకంటే, అప్పుడు రాష్ట్రాలు వ్యవసాయ ఆదాయపు పన్ను విధించేందుకు వత్తిడి కలుగుతుంది—గ్రాంట్లు 880 కోట్లమేరకు ఇవ్వాలనే పెంపుదల ప్రతిపాదన చేయబడింది. పట్టణ రంగంపై పెరుగుతూ వున్న భారానికి బలియయ్యే ఒక రాజకీయ ప్రభావం ఇది.

మనం అభివృద్ధిని సాధించాలంటే, సాధనసంపత్తి ఎంతైనా అవసరమనేది సత్యమే. అయితే అంతకంటే ముఖ్యమైన సత్యమేమంటే, మన సాధనసంపత్తిని సృష్టించే నిమిత్తం మనకు అభివృద్ధి రాహిత్యమనేది. పరిశ్రామిక రంగంలో 10 లేక 12 శాతం అభివృద్ధి పొందకుండా, సామాజిక న్యాయానికి సంబంధించిన పథకాని, చేబట్టాలన్నా ప్రభుత్వానికి కష్టసాధ్యం అవుతుంది. ఆర్థికంగా వడం దుర్లభం.

సమితిలో బంగ్లా సభ్యత్వం సమస్య:

రష్యా చర్యలపలనే వీటో : చైనా వివరణ

హాంగ్‌కాంగ్, ఆగస్టు 28 : ఐక్యరాజ్య సమితిలో బంగ్లాదేశ్ సభ్యత్వం పొందేట్లు చేసి "భారత ఉపఖండంలో తన దురాక్రమణను న్యాయబద్ధం" చేసుకోవడానికి సోవియట్ యూనియన్ ప్రయత్నిస్తున్నదని, చైనా నేడు ఆరోపించింది.

"సోవియెట్ ఎత్తుగడవల్లనే భారత ఉపఖండంలో శాంతి ధ్వంసమైంది. అందువల్ల ఐక్యరాజ్యసమితిలో బంగ్లాదేశ్ ప్రవేశాన్ని సాధించడానికి రష్యా కృషి చేయడం దాని అహంకారానికి" సూచన అని పీపుల్స్ డైలీ తన సంపాదకీయంలో పేర్కొన్నది.

గడచిన సంవత్సరం ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానాన్ని పాటించవలదని భారత్‌ను పురిగొల్పింది రష్యాయేనని, దాని ఫలితంగా 90 వేలమంది పాకిస్తాన్ ప్రజలను భారత్ ఇప్పటికీ తనవద్ద ప్రతిభువులుగా వుంచుకున్నదని ఆ సంపాదకీయంలో వున్నట్లు పెకింగ్ రేడియో తెలియజేసింది.

భారత్‌కు, రష్యాకు చెందిన యుద్ధ నౌకలను బంగ్లాదేశ్‌లోని చిటగాంగ్ రేవులో ప్రవేశానికి అనుమతించడం జరుగుతున్నదని సంపాదకీయం పేర్కొన్నది.

బంగ్లాదేశ్‌కు సమితిలో ప్రవేశం అనేది ముఖ్యమైన సైద్ధాంతిక సమస్య అని పీపుల్స్ డైలీ తెలిపింది. బంగ్లాదేశ్ ప్రవేశాన్ని వీటో చేసే న్యాయాన్ని బలపర్చడం చైనా బాధ్యత అని పీపుల్స్ డైలీ వివరించింది.

భారత ఉపఖండంలో సోవియెట్ యూనియన్ జోక్యం చేసుకున్నందున, దురాక్రమణ జరిపినందున చైనా వీటో ఉపయోగించిందని డైలీ తెలియజేసింది.

చైనా అగ్రరాజ్య కూటములకు చెందని దేశాల పక్షాన నిలబడి, సమితిలో అగ్రరాజ్యాలు ఎత్తుగడలు, గుత్తాధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుతుందని, సమితి ముసుగులో అన్ని రకాల దుష్ట చర్యల పాగించడం నిస్సిగ్గులం అని పీపుల్స్ డైలీ వివరించింది.

—:o:—

వెనుకబడిన ప్రాంతాలకు ఖాదీబోర్డు తోడ్పాటు

హైదరాబాద్, ఆగస్టు 28 : షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన ప్రాంతాల కోసం తన సాధారణ బడ్జెట్‌లో ఏడితాలం కేటాయించడానికి ఆంధ్రప్రదేశ్ ఖాదీగ్రామీణ పరిశ్రమల బోర్డు వారు తీర్మానించారు.

ఇలాంటి చర్య తీసుకోవడం యిదే ప్రథమమని అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి చెప్పారు. షెడ్యూల్డ్ కులాల వారి కోసం రెండు లక్షలు కావాలని ఖాదీ గ్రామీణ పరిశ్రమలను కోరడం జరిగింది.

పారిజనులకు, గిరిజనులకు, గుర్తింపు లేని షెడ్యూల్డ్ తెగల వారికి సంస్థల నిర్వహణ పట్ల ఖాదీబోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలనుకున్నది. గిరిజనుల కోసం స్థానికంగా చేయవలసినదిగా ప్రాంతీయ గ్రామీణ పరిశ్రమల అధికారులను కోరడం జరిగింది.

భూటాన్ ప్రగతి సాధన కృషికి పిన్న వయస్కుల నాయకత్వం

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : భూటాన్‌లో 35 సంవత్సరాల వయస్సు ఇప్పుడు వృద్ధాప్యంగా పరిగణించబడుతున్నది.

మిగతా ప్రపంచంతో సమాన స్థాయికి చేరుకోవాలని, ప్రగతి కీలక ఆధునిక దేశంగా రూపొందాలని సత్వర కృషి సాగిస్తున్న భూటాన్‌ను నేడు పాలిస్తున్న రాజు వయస్సు 17 సంవత్సరాలు. అంతేకాదు. 20 సంవత్సరాలు అంతకు లోపు వయస్సుగల వారు అధికారం, పలుకుబడిగల పదవులలో ఉన్నారు.

మధ్య వయస్సువారు లేదా వృద్ధులు ప్రపంచంలో పలు దేశాలను పాలిస్తున్నందున 17 సంవత్సరాల వయస్సును కుర్రతనంగా భావించవీలున్నది. అయితే అలెగ్జాండర్, అక్బర్, బాబర్ 20 సంవత్సరాల లోపు వయస్సులోనే అధికారం చేలాయించడం ప్రారంభించారని, 20 సంవత్సరాల వయస్సు వచ్చే నరికి తమకైన ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని చరిత్ర చెబుతున్నది.

కొద్దివాలంక్రిందటివరకు చక్రాలపై నడిచే వాహనం భూటాన్‌కు కొత్తకొత్తగా వుండేది. రోడ్లు వుండేవి కాదు. కంచర గాడిదలు నడవడానికి వీలైన బాటలు మాత్రమే వుండేవి.

రాజు జిగ్మే డోర్జీ వాంగ్ చుక్ పాలనలో అకస్మాత్తుగా భూటాన్ అభివృద్ధి కృషి ఏడు సంవత్సరాల క్రిందట ప్రారంభమైంది. ఈ నాడు దేశంలో జీవులు తిరుగుతున్నాయి. విద్యుచ్ఛక్తి, దానితోబాటు వుండే ఆధునిక సదుపాయాలు భూటాన్‌లోనివట్టి బాలు, పల్లెలలో ప్రజా జీవితంలో భాగమై పోయాయి.

43 సంవత్సరాల వయస్సులో రాజు జిగ్మే జిగ్మే 21 వ తేదీన సైరోలీలో మరణించినప్పుడు భూటాన్, దాని పొరుగు దేశాలు దిగ్భ్రాంతి చెందాయి.

భూటాన్‌ను ప్రపంచ దేశాల సరసన చేర్చే కృషికి భారత్‌స్నేహం అనే విధానాన్ని ప్రాతిపదికగా రాజు జిగ్మే అనుసరించారు.

సజావుగా అధికారం బదిలీ

ఆయన మరణానంతరం గడచిన ముప్పయి రోజులలో అధికారం బదలాయింపు చెప్పుకోదగ్గంత సజావుగా జరిగిపోయింది. ప్రగతి, సౌభాగ్యం సాధనకు కీర్తిశేషుడయిన రాజు అనుసరించిన మార్గాలనే అనుసరించాలన్న దృఢ సంకల్పం అధికారంలో వున్న వారిలో వ్యక్తమైంది.

దీనివల్ల "రాజభవనంలో కుట్రలు" నేవి లేవని సూచ్యమవుతున్నదని, అంతేగాక కీర్తిశేషుడైన రాజు దూరదృష్టి కూడా వెల్లడవుతున్నదని పరిశీలకులు భావించారు.

రెండుసంవత్సరాల క్రిందట తనకు రెండవసారి గుండెపోటు వచ్చినప్పుడు రాజు జిగ్మే తన అవసానదశ సమీపించిందని అర్థంచేసుకుని, పరిపాలనలో తన కుమారునికి, కుమార్తెలకు శిక్షణ నివ్వడం ప్రారంభించారు. ప్రస్తుత రాజు అల్కిలిడ్జురా(ఒడామె వయసు 20 సంవత్సరాలు, రెండవ ఆమె వయస్సు 19 సంవత్సరాలు) ఆర్థిక, వాణిజ్య, అభివృద్ధి మంత్రిత్వ శాఖల్లో రాజ ప్రతినిధులుగా నియుక్తులైనారు.

జిగ్మే నాయకత్వం

మంత్రి మండలిలోను, జాతీయ పార్లమెంటులోను చర్చలు, వాదోపవాదాలు నిరాఘాటంగా సాగడానికి రాజు జిగ్మే స్వేచ్ఛ నిచ్చారు. అయితే ఎల్లప్పుడూ ఆయన శక్తిమంతుడైన నాయకుడుగా కూడా వ్యవహరించే వారు. శక్తిమంతుడైన నాయకుడు ఉంటేనే భూటాన్ వర్ధిల్లిందని దేశ చరిత్ర చెబుతున్న వాస్తవాన్ని, బాధాకరమే అయినా ఆయన గుర్తుంచుకోక తప్పలేదు.

ప్రస్తుత రాజు సింగ్యే పరిణత బుద్ధిని ప్రదర్శించినప్పటికీ, ఆయన నాయకత్వం ఎంత శక్తిమంతంగా వుంటుంది, మంత్రి మండలిని, రాజ సలహాదారుల మండలిని, పార్లమెంట్‌ను తాను ఎన్నుకున్న మార్గాన ఎంతవరకు నడిపించగలదో అన్న విషయాలు వేచి చూచి నిర్ణయించుకోవలసినదేనని పరిశీలకులు అంగీకరిస్తున్నారు.

ద్వైపాక్షిక సహాయంగాని, భూటాన్‌లో విదేశీయుల ఉనికిగాని విలు లేదని పాతరాజు దృఢంగా నిరాయించారు. భారత్ నుంచి సహాయానికి మాత్రమే మినహాయింపు ఇవ్వబడింది.

బంగ్లాదేశ్ పట్ల భూటాన్ సానుభూతి

గడచిన సంవత్సరం బంగ్లాదేశ్ సంక్షోభం పెచ్చరిల్లినప్పుడు రాజు జిగ్మే పాకిస్తాన్ విశ్వాసిక మార్గాన్ని, ఆయన సైన్యానికి బెంగాలీలను అణచివేయడానికి అమెరికా ఆయుధాలను సరఫరా చేయడాన్ని నిశితంగా విమర్శించారని ఆయన స్నేహితులు, సన్నిహితులు యిటీవల వెల్లడించారు. అంతేకాదు, ఇల్లినాయిస్ (అమెరికా) కు చెందిన రిపబ్లికన్ పార్టీ సెనెటర్ పెర్సీ భూటాన్ రాగా, అనూహ్యంగా ప్రవర్తిస్తున్న ఆ ప్రభుత్వంతోను, ప్రభుత్వ పక్షానికి చెందిన వారితోను తన కెలాంటి సంబంధం లేదని చెప్పి ఆయనను కలుసుకోవడానికి రాజు జిగ్మే నిరాకరించారు.

చివరకు యుద్ధంప్రజ్వరిల్లి బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని భారత్ గుర్తించిన వెంటనే భూటాన్ గుర్తించింది. తింపు (భూటాన్ రాజధాని)లోని భారత దవుత్య ప్రతినిధులకు యిది ఆశ్చర్యం కలిగించింది.

భూటాన్, భారత్ మధ్య అక్కడక్కడ కొంత మర్దనలాంటిది జరిగిన జాడ వున్నది. కాని మొత్తంమీద సంబంధాలు అత్యంత సౌహార్దపూర్వకంగానే ఉంటున్నాయి.

రాజు జిగ్మే మృతికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఉపరాష్ట్రపతి పథక్ నాయకత్వాన భారత్ ప్రతినిధివర్గం భూటాన్ వెళ్లినప్పుడు, భారత్‌తో సన్నిహితతరసంబంధాలు, స్నేహం అనే విధానాలను కొనసాగించాలన్న తన వాంఛను కొత్త రాజు పదేపదే గట్టిగా వ్యక్తం చేశారు.

లేఖలు

విజయవాడ సిటీ సర్వీసులు

ఆర్యా!

విజయవాడలో యిటీవల సిటీబస్సు ప్రమాదాలు అధికమైనాయి. తత్ఫలితంగా ఎందరో నిండు ప్రాణాలతో వాటికి బలై పోతున్నారు. జనాభాను క్రమబద్ధంచేయాల్సిన అవసరతకు ఎంతైనా పుష్టిదని ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టితే విజయవాడలో సిటీ బస్సు డ్రైవర్లు అవసరపు ప్రమాదాలను చేట్టి ఒక కొత్త పద్ధతికి కూర్చదర్శకులయ్యారన్న సంగతిని పాటుతున్నారు. వారు నడిపే వేగం అరిమితం. వారు పడే పాటిలు నడిరోడ్డు పక్కనా తీతం. ట్రాఫిక్ నియంత్రణలను నిరాతంకొన్ని సందర్భాలలో ఉల్లంఘించి తమ యిష్టానుసారం బస్సులను నడుపుతున్న తీరును గమనించి యిప్పటి పాఠులుకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పోవాల్సిన స్థితికి సిద్ధం కావల్సి వస్తోంది. కొన్ని బస్సులు మామూలుగా ఆగవలసిన చోట ఆగడం లేదు. పరిశీలిస్తే బస్సులు గమ్యస్థానం చేరుకోవడానికి తత్ఫలితంగా మిళ్ళించివేయడం జరుగుతోంది. ఈ కారణంగా ఆయాయాస్థుల వారకు మధ్యల

పశ్చిమగోదావరిజిల్లా గ్రామంలో ధాన్యం దోపిడి: పోలీసు కాల్పులు

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఆగస్టు 28 : పశ్చిమ గోదావరిజిల్లా పట్టూరు గ్రామంలో ధాన్యం దోపిడికి గత అర్ధరాత్రి ప్రయత్నించిన రెండు వందలమంది వరకు గల హరిజనుల గుంపుపై చెదరగొట్టడానికి పోలీసులు రెండు బార్లు కాల్పులు జరిపారు. దానితో పరిసరాలలో గల పొలాలలోకి హరిజనులు పరారయినారు. పోలీసు కాల్పులవల్ల ఎవరూ గాయపడలేదు.

గత అర్ధరాత్రి రెండు వందలమంది హరిజనులు గుమిగూడి ఒక బియ్యం మిల్లుపై దాడి చేశారు. 35 బస్తాల ధాన్యం దోచుకున్నారు. మరొక గ్రామస్తుని ఇంటిపై దాడి చేసి 30 బస్తాల ధాన్యం దోచుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా ఆ గ్రామంలో గస్తీ ఉంచిన ఇద్దరు పోలీసులు ఏమీ చేయలేక ఏలూరులోని పోలీసు ప్రధాన కార్యాలయానికి పోను చేశారు.

వెంటనే పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వి. పెద్దరెడ్డి, డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఆర్. సీతారామారావు పదిమంది రిజర్వు కానిస్టేబుల్స్ హుటాహుటిన ఆ గ్రామానికి వెళ్లారు. ఆ సరికి పైన లూటీ చేసిన ధాన్యం హరిజనుల మధ్య పంపిణీ కూడా జరిగింది.

పోలీసులు నిందితులను పట్టుకోవడానికి ప్రయత్నించగా వందలాది హరిజనులు గుమికూడి పోలీసులపై రాళ్లు రువ్వారు. అయిదుగురు కానిస్టేబుళ్లు గాయపడ్డారు. అంత కాల్పులు జరుపవలసినదిగా పోలీసులకు డిప్యూటీ సూపరింటెండెంట్ ఉత్తర్వు చేశారు. వెంటనే పోలీసులు రెండు బారు లు కాల్చారు. హరిజనులు పొలాలలోకి పరారయినారు.

నేడు పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు. గాయపడిన పోలీసు కానిస్టేబుళ్లకు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేశారు.

ఈ సంఘటన అనావృష్టి పరిస్థితుల కంటే పట్టూరులోని ముటా తగాదాలకు సంబంధించినదిగా గోచరిస్తున్నదని పోలీసు సూపరింటెండెంట్ చెప్పారు. పట్టూరు ముటా తగాదాలకు ప్రసిద్ధి చెందింది.

ఇలాంటి దోపిడీ సంఘటనలు పునరావృతం కాకుండా అనావృష్టికి గురయిన చింతలపూడి తాలూకాపంటి గ్రామాలలో గస్తీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

బియ్యం మిల్లుపై ముందుగా గుంపు దాడి జరిపిందని, అక్కడ ధాన్యం లేక పోగా ఒక ఇంటిపై దాడి చేసి 32 బస్తాలు, మరొక ఇంటిపై దాడి చేసి 35 బస్తాలు దోచుకున్నారని పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నారు.

రాజ్యాంగం 26 వ సవరణ బిల్లుపై రిట్ దరఖాస్తు

సుప్రీంకోర్టు అనుమతి: అక్టోబర్ 23న విచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 28: మాజీ సంస్థానాధీశుల గుర్తింపును ఉపసంహరించుకుంటూ వారికిచ్చే భరణాలు, ఇతర సదుపాయాలు రద్దు చేస్తూ సవరించిన 26 వ రాజ్యాంగ సవరణను చెల్లనేరదని సవాలు చేస్తూ దాఖలు చేయబడిన రెండు రిట్ పిటిషన్లను సుప్రీంకోర్టు విచారణకు నేడు అంగీకరించింది.

రాజ్యాంగాన్ని కొత్తగా సవరిస్తూ చేసిన మరి మూడు బిల్లులు కూడా చెల్లవంటూ వచ్చిన మరొక రిట్ దరఖాస్తు కూడా స్వీకరించబడింది. ఈ మూడింటిపై అక్టోబరు 23 న న్యాయమూర్తులందరూ గల ధర్మాసనం విచారణ ప్రారంభిస్తుంది.

పై మూడు దరఖాస్తులు రాజ్యాంగం 24 వ 25 వ సవరణ బిల్లులను సవాలు చేస్తున్నవి. ప్రాథమిక హక్కులను సవరించే అధికారాన్ని ఈ బిల్లులు పార్లమెంటుకు దఖలు పరుస్తున్నవి.

దరఖాస్తులను శ్రీ ఇస్పీకర్ ఉలిఖాన్ (మలేర్‌కోట్ల), శ్రీ ఆర్. జి. డి. పట్వర్ధన్ (కుందువాడ్) లు పెట్టుకున్నారు.

సెప్టెంబరు 30 వ తేదీనాటికి కౌంటర్ ఎఫిడవిట్‌లను దాఖలు చేయవలసిందిగా కోర్టు వారు కేంద్ర ప్రభుత్వానికి తాఖీదు పంపారు.

గత యేడాదిలో రాజ్యాంగం 24 వ, 25వ సవరణ బిల్లులను ఆమోదించిన తర్వాత 26 వ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది.

—:o:—

వీటో రద్దుకు మారాలు

బంగ్లాదేశ్ మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 28: ఐక్యరాజ్యసమితి కార్యకలాపాలలో వీటో పద్ధతిని శక్తిహీనం చేసే పద్ధతిని గురించి చిన్న దేశాలు ఆలోచన ప్రారంభించాలని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ అబ్దుస్‌సమద్ నేడు కోరారు.

ఐక్యరాజ్యసమితిలో వీటో పద్ధతి రద్దు కావాలని ఆయన ఇరాక్ నెడుతూ ఢిల్లీలో ఆగినప్పుడు చెప్పారు. అలా రద్దుకాక పోతే చిన్న దేశాలు నిర్వహించే పాత్ర ఏమీ వుండదని ఆయన అన్నారు.

వీటో వినియోగం విషయంలో చైనా "అత్యంత విజ్ఞతారహితంగా" వ్యవహరించిందని, శ్రీ సమద్ అన్నారు. ప్రపంచంలో జనాభాకు సంబంధించి ఎనిమిదవ స్థానం ఆక్రమిస్తున్నదేశం ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వం పొందకుండా నిరోధించే హక్కు చైనాకు లేదని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌ను ఈవరకే యాత్రపంచం గుర్తించిందని, వీటో వినియోగం ద్వారా "యావత్ప్రపంచాన్ని" చైనా కోల్పోయిందని, ఆయన చెప్పారు.

ఐక్యరాజ్యసమితిలో అగ్ర రాజ్యంగా వ్యవహరించబోనని, దమనకాండకు గురిఅయిన జాతుల తరపున తాను పోరాడతానని చెప్పిన చైనా తద్విరుద్ధంగా వ్యవహరించిందని ఆయన విమర్శించారు.

శ్రీ సమద్ పాలం విమానాశ్రయంలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరన్‌సింగ్‌తో మూడు గంటల సేపు సంభాషించారు. నేటి తెల్లవారుజామున ఆయన బాగ్దాద్ బయలుదేరి వెళ్లారు.

ఉపఖండంలో ప్రస్తుత పరిస్థితి గురించి ముఖ్యంగా చైనా వీటో అనంతరం ఏర్పడిన పరిస్థితిని గురించి ఉభయ విదేశాంగమంత్రులు వివరంగా చర్చించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న భారత్, పాక్ అధికారుల చర్చల దోరణిని శ్రీ సమద్‌కు శ్రీ స్వరన్‌సింగ్ ఎరుకపర్చినట్లు, విశ్వసించబడుతున్నది.

—:o:—

చండిమర్, ఆగస్టు 28 : హర్యానా నుంచి ఈ ఏడాది తొమ్మిదిమంది టీచర్లను తెలుగు భాష నేర్చుకోవడానికి హైదరాబాద్ కేంద్రానికి పంపించారు.

గత రెండేళ్ళుగా 45 మంది టీచర్లకు పది నెలల ట్రెయినింగ్ గత రెండేళ్ళలోనే ఇచ్చారు. వీరు హర్యానాలోని నిర్ణీత పాఠశాలలో తెలుగును మూడవ భాషగా బోధిస్తున్నారు. (ప)

బక్కింగ్‌హాం కాల్వ మరమ్మతు ఆలస్యంపై ప్రశ్నలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 28 : బకింగ్‌హామ్‌కాల్వ బాగు చేతకు రు. 49 లక్షలు కేంద్రం అప్పుగా యిచ్చినా, ఇప్పటివరకు చెప్పదగిన ఖర్చు జరగలేదని ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసన సభలో శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఉపసభాపతి శ్రీ చలిటి జగన్నాథరావు అధ్యక్షస్థానంలో వున్నారు.

ఈ ప్రశ్న ఎత్తుకోవడంతోనే ఇదివరకే సమాధానాన్ని ఇచ్చి వున్నామని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఇదివరకు కాల్వ లోతు చేసే విషయం అడిగామని, ఇప్పుడు వెడల్పు చేసే విషయం అని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

భగవతి కమిషన్ సిఫారుసును అనుసరించి రెండు దశలలో బకింగ్‌హామ్ కాల్వ బాగు చేయబడు తున్నదన్నారు. 1971—72 లో రు. 2999లు, 1972—73 లో రు. 6183 ఖర్చు చేశారని, కొంత దర్యాప్తు కూడా జరుగుతోందని చెప్పారు. శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు సమాధానంగా నాల్గవ ప్రణాళిక అంతమయ్యే సరికి ఈ మొత్తం ఖర్చు అవుతుందని భావించడం లేదన్నారు. అయిదవ ప్రణాళిక అంతానికి తగిన ఫలితాలు సాధించగలమన్నారు.

15 పైసలకు మంచి ఆహారం ప్యాకెట్

న్యూఢిల్లీ, ఆగస్టు 28: మైసూరులోని కేంద్ర ఆహార పరిశోధనా సంస్థవారు—50 గ్రాములలో 15 పైసల ఖరీదులో లభ్యం చేయడానికి అనువైన, పౌష్టికమైన, సరసరి తినడానికి అనువైన ఆహారపు ప్యాకెట్‌ను తయారు చేశారు. దీనిలో 16 గ్రాముల మాంసకృత్తులు (ప్రొటీన్స్) వుంటాయి. నూరు గ్రాముల ఈ ఆహారంలో 400 కాలరీల పోషక శక్తి లభ్యం కాగలదు. ఈ విషయాన్ని లోక్‌సభలో వ్యవసాయ మంత్రి శ్రీ షిండే ప్రకటించారు.

వ్యవసాయ కూలీలకు ఇళ్ల స్థలాలు

ఉపాధి అవకాశాలుగల విద్యా విధానం

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : రాష్ట్ర విద్యా మంత్రులు వచ్చేనెలలో ఇక్కడ సమావేశమవుతున్నారు. ఉద్యోగావకాశాలు వుండే విద్యా విధానాన్ని రూపొందించే సమస్యపై వీరు చర్చిస్తారు.

నేడు లోక్‌సభలో విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ ఈ విషయాన్ని చెప్పారు.

ఈ సమస్యపై తమ మంత్రిత్వ శాఖ ఎంతో శ్రద్ధ చూపుతున్నదని కేంద్ర విద్యా సలహా సంఘం వచ్చేనెలలో సమావేశమై చర్చలు జరిపిన తర్వాత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని శ్రీ షిండే పేర్కొన్నారు.

శ్రీ నరసింహారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రాష్ట్ర భూముల సేకరణచట్టంలోని 70వ సెక్షన్ క్రింద ఇప్పటికే తగిన అధికారాలు కలవని మరిన్ని అధికారాలు కోరే పక్షంలో సహాయం చేయడానికి కేంద్రం సిద్ధంగా వున్నదని చెప్పారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 28: వ్యవసాయ కార్మిక కుటుంబాలకు ఇళ్ల స్థలాలకు భూములను సేకరించడంలో రాష్ట్రాలు కోరితే నిబంధనలు సడలించడానికి కేంద్ర ప్రభుత్వం సహాయపడుతుందని నేడు లోక్‌సభలో వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ.పి. షిండే చెప్పారు.

భూముల సేకరణ శాసనాలపై ముల్లా సంఘం చేసిన సిఫారసులపై రాష్ట్రాలలో ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతున్నదని ఆయన తెలిపారు. సంప్రతింపులతర్వాత ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని శ్రీ షిండే పేర్కొన్నారు.

చైనా ఉపమంత్రి రావల్పిండికి రాక

రావల్పిండి, ఆగస్టు 28: భారత్, పాకిస్తాన్‌లలోని పరిణామాలను గురించి పాకిస్తాన్ అధికారులతో చర్చించేందుకు చైనా ఉప విదేశాంగమంత్రి చియోతో కువాన్‌హువా నేడు పెకింగ్ నుంచి రావల్పిండి వచ్చారు.

ఆయన వెంట చైనా విదేశాంగ శాఖ అధికారులు పలువురు వచ్చారు.

రావల్పిండి చేరిన అనంతరం చియావో కువాన్ ఒక ప్రకటన చేస్తూ, రష్యా పేరు ఎత్తలేదు కాని చైనా పాకిస్తాన్‌లకు వ్యతిరేకత తను ప్రోత్సహిస్తున్నందుకు ఒక అగ్ర రాజ్యాన్ని విమర్శించారు.

సమితి సభ్యత్వానికి బంగ్లాదేశ్ పెట్టిన దరఖాస్తులపై చైనా వీటోను గురించి విలేఖరులు ప్రశ్నించగా, అది చాలా చిన్న విషయమనీ, చైనాకు వ్యతిరేకంగాను, ఉపఖండంలో అవలోధాలు కలిగించడానికి ఒక అగ్రరాజ్యం తన అనుచరులను ప్రోత్సహిస్తున్నదనీ అన్నారు.

చైనా, పాకిస్తాన్‌ల మధ్య మైత్రిని మరింత పటిష్టం చేయడం రమ రాక ఉద్దేశ్యమన్నారు. శ్రీ చియావో శ్రీ భుట్టోను కూడా కలిసికొంటారు.

శ్రీ భుట్టోకు చైనా ప్రధాని చౌఎన్‌లై సందేశం పంపారా అని ప్రశ్నించగా అది అతి రహస్యం అని శ్రీ చియావో జవాబు చెప్పారు.

తాయ్‌లాండ్‌లో హెలికాప్టర్ ప్రమాదం

13 మంది సైన్యాధికారుల మృతి

బ్యాంకాక్, ఆగస్టు 28: 13 మంది తాయ్ సైన్యాధికారులు, ఇక్కడకు 104 కిలో మీటర్ల దూరంలోని ఒక పట్టణంలో సంభవించిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించినట్టు అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసి వచ్చింది.

చని పోయిన వారిలో ప్రథమ ప్రాంతీయ సైనిక డివిజన్ రెప్రెసెంటేటివ్, ఆయన సైనిక సిబ్బంది ప్రధానాధికారి కూడా వున్నారని తెలుస్తున్నది.

రాష్ట్రంలో కొత్తగా 9 చక్కెర మిల్లులు : లైసెన్సులు జారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 28: ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా తొమ్మిది చక్కెర ఫ్యాక్టరీల మిల్లు లకు అనుమతి పత్రాలు— లైసెన్సులు మంజూరు జరిగాయని, మరి నాలుగు అర్జీలు పరిశీలనలో కలవని లోక్‌సభలో వ్రాతమూలకంగా ప్రకటన జరిగింది.

శ్రీలంక కాందిశీకులకు

పాడేరు ఏజెన్సీలో కాఫీతోటలు: కేంద్రమంత్రి ప్రారంభోత్సవం

విశాఖపట్నం, ఆగస్టు 28 : ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడే మొదటి కాఫీతోటకు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఖాదిల్కార్ నిన్న ఉదయం పాడేరు ఏజన్సీలోని పనసబూరులో ప్రారంభోత్సవం చేశారు. శ్రీలంక నుండి వచ్చిన 600 మంది కాందిశీకులు 200 గిరిజన కుటుంబాల ఉపాధి కల్పనకు యీ తోటల పెంపకం జరుగుతుంది.

శ్రీలంకనుండి యింకా కాందిశీకులు రాక ముందే యీ పథకం అమలు జరుపటానికి కారణం, వారు సరసరి యిక్కడికే రావటానికి వీలు కల్పించటానికే నని, యీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్నందుకు తమకు సంతోషంగా ఉన్నదని శ్రీ ఖాదిల్కార్ అన్నారు.

కార్యక్రమానికి రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ లక్ష్మణసింగ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ఆటవీశాఖమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు ప్రసంగిస్తూ కాఫీ నిపుణుడు స్వర్గీయ రామచంద్రరావు యీ పథకం గురించి మొదటే పథకాలు వేశారని పేర్కొన్నారు. గిరిజనులు రెండేసి ఎకరాలలో స్వయం కాఫీతోటలు పెంచదలిస్తే వారికి ఉచితంగా విత్తనాలు తదితర ప్రోత్సాహాలు అందజేయాలని నిర్ణయించినట్లు కూడా ఆయన ప్రకటించారు.

శ్రీ సాగిసూర్యనారాయణరాజు చేసిన కృషి ఫలితంగానే యీ పథకం, యిటువంటి అనేక ఆటవీ పథకాలు అమలులోకి వచ్చాయని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య అన్నారు.

ఆటవీశాఖ ప్రధాన అధికారి శ్రీ పి. ఎన్. రావు ప్రసంగిస్తూ యీ పథకానికి రు. 26.57 లక్షలు ఖర్చు కాగా, ఆదాయం రు. 38.3 లక్షలు రాగలదని, 12 లక్షలు మిగులు వుంటుందని వివరించారు. (స్వ.వి.)

భుట్టోతో చర్చలకు ముజిబ్ తిరస్కృతి

ముందు బంగ్లాదేశ్‌ను గుర్తించాలని షరతు

జినీవా, ఆగస్టు 28 : బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించే వరకు చర్చలు జరిపేది లేదని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ ముజిబుర్‌రహ్మాన్ పాకిస్తాన్ ఆధ్యక్షుడు శ్రీ జుల్‌ఫికర్‌అలీ భుట్టోకు స్పష్టం చేశారని షేక్ ముజిబ్ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ భుట్టో గత వారం షేక్ ముజిబ్ ఆరోగ్య పరిస్థితిని గూర్చి తెలుసుకునేందుకు లండన్‌కు టెలిఫోన్ చేశారని, చర్చలు జరపాలని అప్పుడు ఆయన కోరారని, ముజిబ్ ప్రతినిధి వివరించారు.

అయితే బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించే వరకు అధ్యక్షుడు శ్రీ భుట్టోతో తాము చర్చలు జరిపే అవకాశం గాని, లేదా అధికారుల స్థాయిలో చర్చలు జరిగే అవకాశం గాని లేదని షేక్ ముజిబ్ పాకిస్తాన్ అధ్యక్షునకు స్పష్టం చేశారు.

శస్త్ర చికిత్స అనంతరం షేక్ ముజిబ్ ప్రస్తుతం ఇక్కడ విశ్రాంతి తీసుకుంటున్నారు.

శ్రీ బూరుగ జగదీశ్వరయ్య మృతి

విజయవాడ, ఆగస్టు 28 : ఆంధ్రప్రదేశ్ బంగారు, వెండినగలు, డైమండ్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బూరుగు జగదీశ్వరయ్య నిన్న హైదరాబాద్‌లో మృతి చెందినందుకు విజయవాడ జ్యుయలర్స్ అండ్ బుల్లియన్ మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సజ్జా కోటి సూర్యప్రకాశరావు చౌదరి సంతాపం ప్రకటించారు.

శ్రీ జగదీశ్వరయ్య మృతికి సంతాప సూచకంగా ఆగస్టు 28వ తేదీ సోమవారం నాడు విజయవాడలోని అన్ని జ్యూయిలరీ షాపులను మూసివేస్తున్నట్లు కూడా ఆయన వెల్లడించారు.

పరిహారం చెల్లింపు పద్ధతికి రూపకల్పన: కృష్ణకాంత్ సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 28 : పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న సందర్భాలలో తాత్కాలికి మొత్తాలుగా డబ్బు చెల్లించటం కాకుండా, పరిహారం చెల్లించటానికి ఆ పరిహారం నిర్ణయించేందుకు ఒక పద్ధతిని రూపొందించాలని కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని యువవర్గం సభ్యుడు శ్రీ కృష్ణకాంత్ నిన్న కోరారు.

పార్టీ సభ్యులకు ఆయన నేడు ఒక పత్రాన్ని పంపారు. రాజ్యాంగానికి 25వ సవరణ తరువాత యిప్పుడు పరిహారాన్ని నిర్ణయించే బాధ్యత పార్లమెంటు పైపడింది. పార్లమెంటులో కాంగ్రెసు పార్టీకి మెజారిటీ వున్నందున కాంగ్రెసు పార్టీపై ఒక ముఖ్యమైన బాధ్యత వున్నది అని శ్రీ కృష్ణకాంత్ తన పత్రంలో పేర్కొన్నారు.

సాధారణ బీమా వ్యాపారం జాతీయం బిల్లుపై సంయుక్త పరిశీలక సంఘం తమ నివేదికను పార్లమెంటుకు సమర్పించే తరుణంలో ఆయన పై సూచన చేశారు. రేపు యీ బిల్లుపై లోక్‌సభలో చర్చ జరుగు తుంది.

శ్రీ దాడి గోవిందరాజులు నాయుడు మృతి

బందరు, ఆగస్టు 28 : రిటైర్డ్ జిల్లా జడ్జి శ్రీ దాడి గోవిందరాజులునాయుడు నిన్న మధ్యాహ్నం ఇక్కడ రాజాపేటలోని తమ ఇంట్లో గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ గోవిందరాజులునాయుడు ప్రముఖ రంగస్థల నటుడు. బళ్ళారి రాఘవ, డి. వి. సుబ్బారావు, స్థానం నరసింహారావు వంటి ప్రముఖనటులతో కలసి ఆయన అనేక నాటకాలలో నటించారు. ఆంధ్రనాటక కళా పరిషత్తులోనూ, వారి సలహామండలిలోనూ ఆయన ఇదివరలో సభ్యులుగా ఉండేవారు. కొంతకాలంపాటు ఆయన బందరు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడుగా కూడా పనిచేశారు. (స్వ.వి.)

హైద్రాబాదు జిల్లాలోని 400 గ్రామ పంచాయతీలలో క్షామ నివారణ

సెప్టెంబరు 1 నుండి పనులు ప్రారంభం: రవాణామంత్రి శ్రీ ప్రభాకరరెడ్డి ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు 28: హైదరాబాదు జిల్లాలోని సుమారు 400 గ్రామ పంచాయతీలలో క్షామ నివారణ పనులు సెప్టెంబరు 1వ తేదీన ప్రారంభం కాగలవని రవాణాశాఖ మంత్రి శ్రీ కె. ప్రభాకర రెడ్డి నిన్న సాయంత్రం పత్రికావిలేఖరుల గోష్ఠిలో తెలిపారు.

తొలుత ప్రతి గ్రామపంచాయితీలోనూ సుమారు రు. 10 వేలు ఖర్చు కాగల పనులు చేపట్టడం జరుగుతుంది.

ఇప్పుడు ఖరారు చేయబడిన క్షామ నివారణ కార్యక్రమాల వల్ల ప్రతి బ్లాక్‌లోనూ కనీసం 20 వేల కుటుంబాలకు పనులు లభించగలవని మంత్రి చెప్పారు. ఆయన జిల్లాలో విస్తారంగా పర్యటించి వచ్చారు.

తక్కావి ఋణాల పంపిణీ ప్రారంభమైనదనీ, గ్రామాలకు వెళ్లి గ్రామ పెద్దల సమక్షంలో ఋణాలు అందజేయవలసిందని తహసీల్దార్ హైదాకు తక్కువకాని అధికారులను ఆదేశించడం జరిగిందని శ్రీ ప్రభాకరరెడ్డి తెలియజేశారు.

జిల్లాలో సహాయ కార్యక్రమాల నిర్వహణకు రు. 2 కోట్లు కావలసి ఉంటుందని ఆయన వివరించారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 28: యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ త్వరలోనే పునర్నిర్మాణం కాగలదని లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయములో ప్రకటన జరిగింది.

ఆకాశవాణి

బుధవారంఆగస్టు30

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.04మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 7.15 నాదస్వరం 8.20 పాటల సావిత్రీ దేవి

మ:—11.45 పాటశాలలకు 12.05 పాటల సావిత్రిదేవి 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 మహిళా సమాజం

సా:—5.30 విజయవాడ వలె 6.05 ప్రాంతీయవార్తలు6.30గ్రామసీమలు 6.55 సేద్య సమాచారం 7.15 ఇల్లాల్లా వాకిలి7.30 చిత్రసీమ 7.45 నాటిక 8.15 నాదస్వరం 9.15 వీణ, వేణు, వయొలిన్ 10.00 పాకీ 11.25 ప్రసారసమాప్తి.

హైదరాబాద్—బి

(217.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.40ఈశ్వర అల్లా తేరేనామ్ 7.05 హిందూస్థానీసంగీతం 7.20తరుణతరంగిణి7.30 ఫిల్మ్‌గానే 8.10 కర్నాటక సంగీతం 8.25 చిత్రసీమ 9.00 ఫిల్మ్‌గానే

మ:—2.00 శాస్త్రీయ సంగీత్ 2.20 ఫిల్మ్‌గానే 2.50 శాస్త్రీయ సంగీత్

సా:—5.30 హిందూస్థానీ సంగీతం5.45 ఫిల్మ్‌గానే 6.40 చర్చ 7.05 పాశ్చాత్య సంగీతం 7.20 పల్లెపట్టు 7.50 సీమ చదివారా? 9.00 పైరంగ్ 9.30 యుద్ధ సంగీత్ 10.30 ప్రసారసమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.56 ప్రబోధగేయాలు 7.15వేణువు 7.30 వార్తా వ్యాఖ్య 8.20 హైదరాబాద్ వలె

మ:—11.45 పాటశాలలకు 12.05 కన్నడ : వేణువు 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 పసిడిపంటలు 1.20చిత్రతరంగిణి 1.30 మహిళా సమాజం 2.10 జంధ్యాల సత్యనారాయణమూర్తి

సా:—5.30 జంధ్యాల సత్యనారాయణమూర్తి 5.55సుఖసంసారం6.05ప్రాంతీయ వార్తలు 6.20 బి. సుశీల, బి. సుబ్బలక్ష్మి 6.30 జానపదగేయాలు 6.50 కబుర్లు 7.15 పంటసీమలు 7.45 నిరుద్యోగి విద్యానందం నాటిక 8.15 యువభారతి 9.15 హైదరాబాద్ వలె 10.10 ప్రసారసమాప్తి.

మద్రాస్—ఎ

(416.7 మీటర్లు)

ఉ:—5.55 వందేమాతరం 6.04 తుని ప్పాడల్‌గల్ 6.35 రాధ, జయలక్ష్మి 7.00 ఇన్సైపాడల్‌గల్ 7.25 సేలం ఎస్. జయలక్ష్మి 7.45 ఎస్. రాజం 9.04 చిత్రగానం

మ:—11.30 పాటశాలలకు 12.04 ఎస్. వేదవల్లి : వీణ 12.50 ఎస్. చంద్రశేఖరన్ 1.04 స్త్రీలకు 1.30 ఎస్. వేదవల్లి : వీణ 2.30 జానమ్మాజేబిడ్ 3.04 పిల్లలకై

సా:—5.00 ప్రకటనలు 5.04 ఎస్. జయలక్ష్మి 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 7.45 గ్రామీయకై 8.04 నాటిక 8.30 ఎస్. జయలక్ష్మి 9.15 ఇన్సైచెల్వం9.45 సీరియల్ నాటిక 10.00 విరుందికేట్టవై 11.00 ప్రసారసమాప్తి.

పైడా జూనియర్ కాలేజి, కాకినాడ

జూనియర్ ఇంటర్మీడియట్‌లో ఆర్ట్స్, కామర్సు సబ్జక్టుల తరగతులలో ప్రవేశమునకు అర్హతలు గల అభ్యర్థుల నుండి నిర్ణీత ఫారములలో దరఖాస్తులు 9—9—72తేది, ఆలోపు స్వీకరించబడును. దరఖాస్తు ఫారములను రు. 2—00లు రొఖముగా లేక మనిఆర్డరుద్వారా చెల్లించి, శ్రీ పైడా శ్రీరామకృష్ణమూర్తి,బి.కామ్, మేనేజింగ్ ట్రస్టీ ఆఫ్ పి. వి. ఆర్. ట్రస్ట్, బుద్ధవరపు వీధి, కాకినాడ—1 వారి ఆఫీసులో పొందవచ్చును.

రెడ్డి జనసంఘ

C/o, రెడ్డి హాస్టల్, హనుమాన్ పెట్టి, హైదరాబాద్—1 (ఏ.పి.)

1972—73 యేడాదికి స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడినై అయా కాలేజీల ప్రిన్సిపాల్సుద్వారా దరఖాస్తులు పంపగోరడమైనది. ఈ దరఖాస్తులు అందుకొనుటకు నియమించిన ఆఖరు గడువు తేదీ 30, సెప్టెంబరు 1972. ఇందుకు సంబంధించిన ఫారములను ఆనరరీ శ్రమకటరీనుండి పొందవచ్చును. ఇందుకై స్టాంపు వేసిన స్వంత అడ్రసుగల కవరుకూడా జతపర్చి పంపవలెను. చిత్తూరు టపునకు చెందిన హైస్కూలు విద్యార్థులకు మాత్రం ఆరు స్కాలర్‌షిప్పులు మంజూరు చేయబడును.

సై. నాగభూషణ్ రెడ్డి,
ఆనరరీ శ్రమకటరీ.

మిక్కిలి గొప్ప ప్రజాదరణగల పోటీ

ఎంట్రీ ఫీజు లేదు.



మీరుకూడా తప్పకుండా ఒకబహుమతిపొందగలరు.

మొదటి బహుమతి: ఒక న్యూఎర్ పెట్టి ఉత్తమ అబ్జెక్టివ్ రిమెంబరేటర్.

2వ బహుమతి: ఒక టేప్ రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమెరా లేక రేడియోగ్రామ్.

3వ బహుమతి (100): టోయా జపాన్ తయారు వలె,3బ్యాండ్, ఆల్ వరల్డ్ట్రాన్సిస్టర్, వెల రు. 270.

4వ బహుమతి (10): టోయా జూనియర్ ఆటోమాటిక్ తయారు వలె, 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ — ఖరీదు రు. 250.

మీరు చేయవలసినది

పైన చూపబడిన ఖాళీగళ్లలో 9 (తొమ్మిది) నుండి 24 (ఇరవైనాలుగు) వరకు గల తగిన అంకెలను అడ్డముగా, నిలువుగా లేక అయిమూలలా ఎట్లు కూడినా మొత్తము 66 (అరవై ఆరు) వచ్చేట్లు, చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకమారు మాత్రం ఉపయోగించవలెను.

ఎంట్రీ ఫీజు : ఎంట్రీ ఫీజు లేదు. ఇది ప్రదర్శన కొరకు నడుపబడు పోటీ.

పోస్టు చేయుటకు ఆఖరు తేదీ: 25—9—72. ఫలితములకు తేదీ: 30—9—72.

సహాయముకొరకు 62 మొత్తములగు నమూనా.

20	10	19	13
15	17	8	22
9	23	14	16
18	12	21	11

నిబంధనలు:— (1) ఎంట్రీలు పంపుటకు సాదాకాగితము ఉపయోగించండి. (2) సవరణలు, దిద్దుట వగైరాలు గల ఎంట్రీలు నిరాకరింపబడును. (3) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. పట్టబద్ధముగా వ్యాఖ్యమైనది. ఈ పోటీ విషయములో ఇది యొక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలయొక్క నక్రమము మాయొక్క అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. సరిగు బహుమతి ఇవ్వబడదు. (5) మొదటి బహుమతి (1) మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సక్రమంగా నున్నట్లు కనుగొనబడినదానికి యివ్వబడును. (6) రెండవ బహుమతి (1) పై మూడు వరుసల సక్రమంగానున్న ఎంట్రీ ఇవ్వబడును. (7) మూడవ బహుమతి (100) మా అఫీషియల్ సొల్యూషన్ యే వరుసలోగాని యే అంకెగాని సమానముగా నున్

—: సినిమా ప్రకటనలు :—
తప్పక చూడండి

విజయవాడ-మారుతిలో
శ్రీరాం ఫిలింస్
నిజంనిరూపిస్తా
ఈస్ట్‌మన్ కలర్ చిత్రం

శ్రీ సారథి స్టూడియోస్ వారి
ఆత్మీయులు
నాగేశ్వరరావు, వాణిశ్రీ

విజయవాడ-రాజకుమారిలో
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
దత్తపుత్రుడు
పూర్తి రంగుల చిత్రం

19 వ రోజు
శ్రీసంజీవి మూవీస్-
నీతి నిజాయితీ
దర్శకత్వం: రంగోటం శ్రీనివాసరావు
(పూర్తి వినోదభరిత చిత్రం)

కృష్ణ సమర్పించు
జయప్రద విక్టరీ
పండంటి కాపురం
ఈస్ట్‌మన్‌కలర్

68 వ రోజు
ఉషశ్రీ వారి
మానవుడు - దానవుడు
శోభన్‌బాబు, శారద

'నాగేశ్వరమహాత్మ' ప్రైవేటు వర్క్సు వారు
'తిన్నదమ్ములు' వంటి ఉత్తమ చిత్రాలను
అందించిన డి.బి.ఎస్. వారి
అబ్బాయిగారు అమ్మాయిగారు
ఆగస్టు 31 విడుదల!
ఉదయం ఆటతో
శ్రీజ్యోతిరాయల్ దర్శకత్వం వి.రామచంద్రరావు సంగీతం కె.వి.మహాదేవన్ ఎస్.ఖిలింస్

మాతృమూర్తి అనురాగాన్ని ప్రస్ఫుటంగా
ప్రతిబింబించిన చిత్రం!
ప్రతి తల్లి మాతురు చూడవలసిన చిత్రం!!
ఆడువారిని విపరీతంగా ఆకర్షిస్తున్న
చిత్రం!!!
పతకమూరి సుబ్బారాయుడు సమర్పించు
భానూ మూవీస్
కన్నతల్లి
నిర్మాతలు
డి.వి.వి.ఆనందరెడ్డి, రుద్రరాజు నీలకంఠరాజు
దర్శకత్వం: టి.మాధవరావు
లక్ష్మి ఫిలింస్

నూటికి నూరుపాళ్లు ఆడపిల్ల పెళ్లి సమస్య
మిమ్మల్ని ఆనందపరిచే చిత్రం!
ప్రతిసారీ పెళ్లి చూపులకంటూ బలిపశువులా ముస్తాబవటం వాళ్లడిగిన ప్రశ్నలన్నిటికీ నేర్పుగా రాలిలా సమాధానాలు చెప్పటం. నేను భరించ లేను నాన్నా!
సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్ వారి
విరాట దంపతులు
నిర్మాత-దర్శకుడు: కె.హేమాంబరధరరావు. ఫ్యూజిటివ్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Radha krishna Vijayawada Phones: 75667 & 75226.

క్రీడారంగం:

ఒలింపిక్ హాకీ పోటీలు: భారత్, హాలెండ్‌ల డ్రా

మ్యూనిచ్, ఆగస్టు 28: మ్యూనిచ్ ఒలింపిక్ హాకీ పోటీలో "బి" గ్రూపులో భారత్, హాలెండ్ జట్లు నిన్న 1—1 స్కోరుతో డ్రా అయినాయి.

ఆట ప్రారంభమయిన రెండు నిముషాలకే హాలెండ్ ఆటగాడు క్రూజ్ గోల్ చేశాడు. భారతీయ ఆటగాడు అశోక్‌కుమార్ ఆ తర్వాత గోలు చేశాడు. ఆట ద్వితీయార్థంలో ఏ జట్టుకూ గోలు కాలేదు. దానితో ఆట డ్రా అయింది.

మాజీ ఒలింపిక్ ఛాంపియన్, ప్రపంచ హాకీ పోటీల్లో కాంస్య పతక విజేత అయిన భారత్ జట్టు మెక్సికో ఒలింపిక్స్‌లో ఆరవ స్థానంలో వచ్చిన హాలెండ్ జట్టును అధిగమించలేక పోవడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది.

ఫ్రాన్స్‌పై పాకిస్తాన్ గెలుపు

"ఏ" గ్రూపు పోటీలో ప్రపంచ ఛాంపియన్స్, ఒలింపిక్ ఛాంపియన్స్ అయిన పాకిస్తాన్ జట్టు నిన్న ఫ్రాన్స్‌ను 3—0 స్కోరులో వోడించింది. పాకిస్తాన్ జట్టులో సయీద్ అన్వర్ ఒక్కడే రెండు గోలులు సాధించాడు.

"ఏ" గ్రూపులో మరో పోటీలో అర్జెంటీనా స్పెయిన్‌ల 1—1 స్కోరుతో డ్రా అయినాయి. మలేషియా ఉగాండా జట్టును 3—1 గోలులతో వోడించింది.

గ్రూపు "బి"లో పోలెండ్, క్యూబాను 1—0 స్కోరుతో వోడించింది.

"ఏ" గ్రూపులో పశ్చిమ జర్మనీ బెల్జియం జట్టుపై 5—1 గోలులతో విజయం సాధించింది.

కుస్తీ పోటీలు

కుస్తీ పోటీలో భారత్‌కు చెందిన సత్‌పాల్ సింగ్, సుదేష్‌కుమార్‌లు తమ ప్రారంభ పోటీలో నెగ్గారు. అయితే మారుతి అద్కార్ గట్టి దెబ్బతిన్నాడు.

సత్‌పాల్ సింగ్ పోలెండ్‌కు చెందిన స్జ్టెలార్‌స్కీపై, సుదేష్‌కుమార్ టర్కీకి చెందిన రిజాలాప్ ఆలీపై అధికృత సంపాదించారు.

బాంటమ్ వెయిట్ విభాగంలో భారత్‌కు చెందిన ప్రేమనాథ్ ఆస్ట్రేలియాకు చెందిన రేమాండ్ బారీపై సునాయాసంగా గెలిచారు. లయిట్ వెయిట్ విభాగంలో భారత్‌కు చెందిన జగ్‌రూప్‌సింగ్‌ను మంగోలియాకు చెందిన పెండెండం వట్పాడోర్జ్ వోడించారు.

ఫ్రీ స్టయిల్ కుస్తీ పోటీలో నిన్న జపాన్, రష్యాలకు ఎక్కువ పాయింట్లు లభించాయి. నిన్న అయిదు పోటీలో జపాన్, రష్యాలు అయిదింటిలోను గెలిచాయి. అమెరికా, ఇరాన్‌లు మూడు పోటీలలో గెలిచారు. ఒక పోటీలో డ్రా అయినాయి. ఒక పోటీలో వోడిపోయాయి.

స్వీడన్‌కు స్వర్ణ పతకం

ఒలింపిక్ క్రీడోత్సవాలలో మొదటి స్వర్ణ పతకాన్ని నిన్న స్వీడన్ గెల్చుకొన్నది. ఒలింపిక్స్‌లో మొత్తం 364 స్వర్ణ పతకాలు ప్రదానం చేయబడతాయి.

పిస్టల్ షూటింగ్‌పోటీలో స్వీడన్‌కు చెందిన స్కానాకెర్ 567 పాయింట్లు సంపాదించుకొని స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఆతడు సాధించిన స్కోరు ఇదివరకటి ఒలింపిక్ రికార్డుకంటే అయిదు పాయింట్లు ఎక్కువ.

వెయిట్ లిఫ్టింగ్‌లో బర్మా కొత్త రికార్డు

ఫ్లయివెయిట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలో బర్మాకుచెందిన గ్యీ ఆంగ్ 105 కె.జి.ల బరువు ఎత్తి కొత్త ప్రపంచ రికార్డునునెలకొల్పాడు. ఇదివరకటి రికార్డు 103 కె. జి. లు. దీనిని పోలెండ్‌కు చెందిన స్మాల్ సెర్జ్ నెలకొల్పాడు.

జిమ్నాస్టిక్స్‌లో రష్యన్ మహిళల ముందంజ

జిమ్నాస్టిక్స్‌లో సోవియెట్ మహిళలు ముందంజవేశారు.

నిన్న జరిగిన పోటీలలో రష్యన్ మహిళలకు 189.15 పాయింట్లు తూర్పు జర్మనీకి 187.30 పాయింట్లు చెకోస్లొవాకియా, హంగరీలకు చెరి 182.15 పాయింట్లు లభించాయి.

వసారాలలో భారత్ ఆటగాండ్ర నిద్ర

భారతీయ క్రీడాకారులు వారివెంట వున్న అధికారులు తమకు కేటాయించబడిన గదులు క్రిక్కిరిసిపోయి వుండడంతో వరండాలలో పడుకోవలసి వస్తోంది. జట్టుకు చెందిన అధికారులు ఆలస్యంగా రావడంవల్ల వారికి తగిన ఐస లభించలేదని ఒక అధికారి చెప్పారు.

భారతీయ ఆటగాండ్రు ఆయా పోటీలలో గెలిచినా, గెలవకపోయినా ఒలింపిక్ ఆటల పోటీలు ముగిసేవరకు మ్యూనిచ్‌లోనే వుంటారని రాజా భలీంద్రసింగ్ ప్రకటించారు.

పోలెండ్‌కు స్వర్ణ పతకం

ఒలింపిక్ ఫ్లయివెయిట్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలో గతరాత్రి పోలెండ్‌కు స్వర్ణపతకం లభించింది.

బాస్కెట్ బాల్ పోటీలో జపాన్‌ను బ్రెజిల్ నిన్న వోడించింది.

హైదరాబాద్‌లో ఫుట్‌బాల్ స్టేడియం

హైదరాబాద్, ఆగస్టు 28: లాల్ బహదూర్ స్టేడియంను ఆనుకొని వలేజెదాన్‌లో ఫుట్‌బాల్ స్టేడియం నిర్మాణానికి రాష్ట్ర క్రీడా వ్యవహారాల మంత్రి శ్రీ ఎం. ఆర్. శ్యామరావు నిన్న శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు ఆంధ్ర ప్రదేశ్ క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

రంజీట్రోఫీ క్రికెట్

బెంగుళూరు, ఆగస్టు 28: రంజీట్రోఫీ క్రికెట్ పోటీలతో ఒక్కొక్క మండలంనుంచి రెండు అగ్రశ్రేణి జట్లు పాల్గొనడానికి మరో మూడేండ్లపాటు అనుమతించాలని భారత క్రికెట్ కంట్రోలు బోర్డు కార్యవర్గం నిన్న ఇక్కడ నిర్ణయించింది.

రంజీట్రోఫీ క్రికెట్ పోటీల విషయమై

తోడిపోతకు రైతులకు పంపుసెట్లు సరఫరా

ఒంగోలు, ఆగస్టు 28: రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖా మంత్రిణి శ్రీమతి బి. జయప్రద ఈనెల 22 వ తేదీన కొరిశపాడు సమితిలోని కొరిశపాడు గ్రామాన్ని సందర్శించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు మద్దిపాడు సమితి అధ్యక్షులు శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి అధ్యక్షత వహించారు. కొరిశపాడు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి మంత్రిణికి ఒక వినతిపత్రం సమర్పిస్తూ బ్రాహ్మణ ప్రాంతంలో రోడ్లు నిర్మాణం ఎస్టిలను మంజూరు చేయడం ద్వారా పేద ప్రజలకు పనిపాటలు కల్పించాలని కోరారు.

బ్లాకులో చౌక దుకాణాలు ఏర్పాటు చేయాలని శాసన సభ్యులు శ్రీ డి. ప్రకాశం విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి జయప్రద మాట్లాడుతూ, పేదలకు పనిపాటలు కల్పించే పనులను అమలు జరపవలసిందని, ఇందుకు అవసరమయిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని గుంటూరు, ఒంగోలు జిల్లాల కలెక్టర్లకు తాను తెలియజేశానన్నారు.

మంచినీటి సౌకర్యాలను కల్పించడం ద్వారాను, పశుగ్రాసానికి బుగ్గాలు మంజూరు చేయడం ద్వారాను, చౌక దుకాణాలను ఏర్పాటు చేయడం ద్వారాను, పేదలకు ఉపాధి కార్యక్రమాలను అమలు జరపడం ద్వారాను దుర్భిక్ష పరిస్థితిని ప్రభుత్వం ధైర్యంగా ఎదుర్కొంటుందని ఆమె ప్రకటించారు.

కాలువలు, ఇతర జలాధారాలు వున్నచోట నాటినుంచి పొలాలకు నీటిని తోడి సాగు కోడానికి రైతులకు పంపు సెట్లను సరఫరా చేస్తామని నీటి పారుదల శాఖ అనంతరం పనులు చేస్తామని ఆమె వెల్లడించారు.

ఒంగోలు జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటేశ్వర్లు, కొరిశపాడు సమితి బి. డి. ఓ. శ్రీ కె. డి. నరసింహస్వామి, అద్దంకి భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు శ్రీ వై. వెంకట్రావు రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ ఎం. వాసుదేవశర్మ (అనమనమూరు సర్పంచ్) వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

—:o:—

ధర, పుటల సంఖ్య షెడ్యూలు అమలు

చిన్న పత్రికల సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 28: దినపత్రికల విషయంలో ధర పుటల సంఖ్య షెడ్యూలును ప్రభుత్వం అమలు జరపాలని అఖిలభారత చిన్న తరహా, మధ్యతరహా వార్తాపత్రికల సంఘం నిన్న విజ్ఞప్తి చేసింది.

వార్తాపత్రికలలో కనీసం 60 శాతం వార్తలు, 40 శాతం ప్రకటనలు వుండాలనే పద్ధతిని కూడా ప్రభుత్వం అమలు జరపాలని ఈ సంఘానికి చెందిన స్థాయీ సంఘం కోరింది.

శ్రీ ఎ. ఆర్. షేర్వాణీ అధ్యక్షతన స్థాయీ సంఘం ఇక్కడ రెండు రోజులపాటు సమావేశమయింది.

తక్కువ్ ట్రాన్సిలర్‌కు చెందిన శ్రీ కె. ఆర్. సుబ్బాలిరావు ఉపాధ్యక్షునిగాను శ్రీ జె. పి. భట్నాగర్ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నుకున్నారు. ఇచ్చే వార్షిక సమావేశాన్ని హైదరాబాద్‌లో జరపాలని తీర్మానించారు.

—:o:—

మద్రాసు, ఆగస్టు 28: తమిళనాడు ప్రయివేటు కాలేజీ మేనేజ్‌మెంట్ సంఘం వారు, ఇప్పటి పి. యు. సి. కోర్సుకు స్థానే రెండేళ్ల ప్రీ—డిగ్రీ కోర్సులను డిగ్రీ కాలేజీలు లేదా ఎడిగా జూనియర్ కాలేజీలలో ప్రారంభించాలని సూచిస్తూ తీర్మానించారు. ఉద్యోగం—వృత్తికి సంబంధించిన విద్యాబోధన ఏర్పాట్లు వుండాలన్నారు.

ఆంధ్ర ముస్లింలకు కూడా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కావాలి

విజయవాడ, ఆగస్టు 28: ఆంధ్ర ప్రదేశ్ మంత్రివర్గంలో ముస్లిం సభ్యుడనే వారుంటే అతను తెలంగాణా ముస్లిం మాత్రమే అవుతున్నాడు కాని ఆంధ్రప్రాంతంలోని 11 జిల్లాలలోని ముస్లింలకు ప్రతినిధులైన శాసన సభ్యులకు ఈ అవకాశం రావటంలేదు. కనుక ఆంధ్ర ప్రాంతీయ 11 జిల్లాలకు చెందిన 10 మంది కాంగ్రెసు ముస్లిం ఎం. ఎల్. ఏ.ల నుంచి గాని, 6 గురు ఎం. ఎల్. సి. ల నుంచిగాని ఎవరో ఒకర్ని మంత్రివర్గంలో నేర్చుకోవలసిన ఆవశ్యకత వున్నది అంటూ యిటీవల ఎనమండుగురు ముస్లిం (కాంగ్రెస్) శాసనసభ్యులు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు ఒక విజ్ఞప్తిచేశారు. ఈ వినతి పత్రంలో వారం ముఖ్యమంత్రి పదవి స్వీకారానంతరం మంత్రివర్గంలో ఆంధ్రముస్లింను తీసుకోగలమని ప్రకటన చేశారని, ఆమాట నిలబెట్టుకోమని కూడా వీరు కోరారు. 1956 నుంచి యీనాటిదాకా యీ కోరిక తీరనిదిగా వుండిపోయింది. ప్రస్తుతం ఉన్న ఆంధ్ర ప్రాంత ముస్లిం శాసనసభ్యులలో నమర్థులు అర్హులు అయినవారున్నారని యీ వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తిపత్రంపై విజయవాడ ఎం.ఎల్.ఏ. శ్రీ అసిఫ్‌పాషా, పెద్దకూరపాడుకు చెందిన శ్రీమతి డా. ఫతీమున్నీసాబేగం, డా. ఎం.ఆర్. డీన్ (విశాఖపట్నం) శ్రీ నాసర్‌బేగ్, శ్రీ హాబీబుల్లామహల్ (రాయచూర్) టి. సయీద్ ఉల్లా బేగ్ (ఏలేరు) శ్రీ ఎం. ఎ. రహమాన్‌ఖాన్, శ్రీ నయ్యద్ రహమత్ అలీ (హైదరాబాద్) లు సంతకాలు చేశారు. ఈ వినతిపత్రం నకలు వ్రతులను వీరు ప్రధానికి, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ శంకరదయాల్ శర్మకు, కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌కు కూడా పంపారు.

ఈ ఏడాదికి సంబంధించిన కార్యక్రమం ప్రకారం దక్షిణ మండలంలో అక్టోబర్ 21 నుంచి డిసెంబర్ 17 తేదీల మధ్య పోటీలు వుంటాయి. మద్రాసు, ఆంధ్ర ప్రదేశ్‌ల మధ్య ఒక పోటీ ఫిబ్రవరి మొదటి వారంలో జరుగుతుంది.

హైదరాబాద్ రేసులు

ఆదివారం ఫలితాలు

హైదరాబాదు, ఆగస్టు 28: హైదరాబాద్ రేసులలో ఏడవ రోజుగా నిన్న జరిగిన పందేలలో ముఖ్యమయిన పందెమయిన ఆగస్ట్ సేన్స్‌లో "టెనా సిటీ" అనే అశ్వం విజయాన్ని సాధించింది. ఈ అశ్వం సింధియా (గ్వాలియర్) కు చెందినది.

ఆగస్ట్ స్టేక్స్‌లో మూడేళ్ల భారతీయ ఫిల్లీస్ మాత్రమే పాల్గొనవలసి వున్నది. పందెం దూరం: 1600 మీటర్లు. కాగా నిన్న టెనా సిటీ 400 మీటర్ల దూరంలో అంతరాలకు ముందువున్న లేడీ వెంచర్ అనే అశ్వాన్ని అధిగమించి కడు సునాయాసంగా విజయాన్ని సాధించింది.

ఫలితాల వివరాలు:

(1) చైత్రన్నడ్‌ప్లేట్ (1800 మీటర్లు) నాల్గవతరగతి — స్మయిలింగ్ ప్రిన్సెస్ గెలుపొందింది.

(2) తల్వార్‌ప్లేట్: 1200 మీటర్లు, క్లాస్ 2: ఆకాష్‌దూత గెలుపొందింది. గ్లింప్ ఫ్లాష్ రెండవస్థానంలోను, అపోలో —8 మూడవస్థానంలోను వచ్చాయి.

(3) కిర్కపేట్—2000 మీటర్లు. క్లాస్—3. పీర్‌లెస్ గెలుపొందింది. వెయిర్ మవుంట్ రెండవ స్థానం లోను, ఫయిటింగ్ బాక్స్ మూడవ స్థానంలోను వచ్చాయి.

(4) గంజెస్ ప్లేట్—1200 మీటర్లు, క్లాస్ బి— రేసింగ్ ఎమోన్స్ గెలుపొందింది. స్పిరిట్లింగ్ జెమ్ రెండవ స్థానం లోను, ఫయింగ్ ప్రిన్సెస్ మూడవ స్థానంలోను పాపా లూడా నాల్గవస్థానంలోను వచ్చాయి.

(5) గర్ట్ స్టేక్స్ (1972) 1600 మీటర్లు. మూడేళ్ల భారతీయ ఫిల్లీస్‌కు మాత్రమే. టెనా సిటీ గెలుపొందింది. లేడీ వెంచర్ రెండవ స్థానంలో వచ్చింది.

(6) చోటా నాగపూర్ స్టడ్‌ప్లేట్—1400 మీటర్లు, క్లాస్ ఏ. సామ్రాట్ అశోక్ గెలుపొందింది. పాలిటీషియన్ ద్వితీయ స్థానంలోను, స్వీట్ వన్ తృతీయ స్థానంలోను వచ్చాయి.

(7) కిన్‌సన్ ప్లేట్—1600 మీటరు క్లాస్ బి. మైకాఫ్లవర్ గెలిచింది. ఇంటర్ లాకెన్ రెండవస్థానంలోను, సీపాలెస్ మూడవ స్థానంలోను వచ్చాయి.

జాక్‌పాట్— రూ. 762, మొత్తం 178 టిక్కెట్లు. ట్రిబుల్— రూ.108, మొత్తం 491 టిక్కెట్లు. తనాల— రూ 3806. మొత్తం 9 టిక్కెట్లు.

కొంతమంది ఆసియన్‌లకు ఉగాండా ప్రత్యేకాహ్వానం

కంపాలా, ఆగస్టు 28: తమ దేశంలోని ఆసియావాసులందరూ నవంబర్ 7 వ తేదీనాటికి దేశం విడిచి వెళ్లిపోవాలని తాము ఉత్తర్వు చేసినప్పటికీ, పౌరులు కాని కొంత మంది ఆసియన్‌లను ఉగాండాలో ఉండడానికి ప్రత్యేకంగా ఆహ్వానించగలమని ఉగాండా అధ్యక్షుడు జనరల్ అమిన్ నిన్న ఇక్కడ చెప్పారు.

పాకిస్తాన్ లాహోర్, వ్యవసాయ శాఖామంత్రి శ్రీ పూన్‌బట్టీ రైడియోలో జనరల్ అమిన్ మాట్లాడుతూ, భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, బ్రిటిష్ జాతీయులను తమ దేశంనుంచి బహిష్కరించాలన్న నిర్ణయం వల్ల, ఆ దేశాలతో ఉగాండా సంబంధాలు దెబ్బతిన్నవన్నారు. ఉగాండా ఆర్థిక వ్యవస్థను తమ దేశస్థుల చేతులలో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించడం వల్ల, ఆ దేశాల వారిని బహిష్కరించడం జరుగుతున్నదన్నారు. పౌరులు కాని ఆసియన్‌లనుకొందరిని తాము ప్రత్యేకంగా ఆహ్వానించగలమనీ, వారు వస్తే హర్షించగలమనీ ఆయన అన్నారు. అయితే ఈ విషయమై ఆయన వివరంగా చెప్పలేదు. అయితే కొన్ని వృత్తులలో ఉన్న ఆసియన్‌లను పలువురిని తమ ప్రయాణాలను 12 నెలలపాటు వాయిదా వేసికోవలసినదిగా ఉగాండా ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది.

పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ భుట్టో పంపిన సందేశానికి బంగ్లాదేశ్ అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిన అనంతరం సమాధానం ఇవ్వగలమని జనరల్ అమిన్ తెలిపారు.

ఆరోగ్యంగా ఉండేందుకు మార్గదర్శకులు
డా. రాయ్ (Govt. Regd.)
సెక్స్ స్పెషలిస్ట్
(గుప్త రోగ నివారణ నిపుణులు) సంప్రదించు వేళలు: ఉ.8—1, సా. 4—9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ—3
ఫోన్: 74658

ఆగస్టు 31 శుక్రవారం
విజయవాడ: అప్సర థియేటర్
గుంటూరు: రంగమహల్
ఆంధ్రులు ముక్తకంఠంతో కలిగిన ఎరుగని పూర్తి ప్రేమ, సస్పెన్స్ మరియు సెక్సుతో కూడిన అందరూ చూడవలసిన చిత్రం
అశోక్‌కుమార్... వైజయంతి నటించిన
ఇద్దరు బాలి... కబీర్ బేడీ... హెలెన్... రాజేంద్రనాథ్... యల్‌కే కపూర్
సజా
సంగీతం: సోలో కె బిమ్
బారటే ఫిల్మ్స్ వారి

వానల కొరత, నత్రజని ఎరువుల కరవు.
రైతులకు ఆదుర్దాతో కూడిన రోజులు.
ఏమిటి మార్గం?



నత్రజని, నీరు. పంటల పెరుగుదలకు అత్యంత ముఖ్యమైనవి — వాటికే కొరత! అయినా కూడా, పొటాష్‌ను ఉపయోగించి మనం మేలురకం పంటలను వీలైనంత ఎక్కువ పండించవచ్చు.
మీరు వాడే ఎరువులలో తగినంత పొటాష్ ఉంటూవుంటే, నత్రజని మరియు నీరు వీలైనంత ఎక్కువగా వినియోగించుకోబడుతవి. ఎలాగ?
రెండు విధాలుగా పంటలు నీటి కొరతను ఎదుర్కొంటవి:
1. (అ) ఎక్కువ నీరు ఆవిరైపోకుండా అదుపులో ఉంచడం ద్వారా (ఆ) ఇంకా లోతుకుపోయి నీటిని వెతుక్కోవడానికి వీలుగా వేళ్లు సాగి పెరిగేటట్లు చేయడం ద్వారా.
2. (అ) మొక్కల పెరుగుదలను క్రమబద్ధం చేసి, నీరు, నత్రజని పూర్తిగా ఉత్పత్తికరమయేటట్లు చూడడం ద్వారా, (ఆ) భూమిలోగల క్రిమికీటకాల మూలంగా నత్రజని నష్టపోకుండా చూసి, 40 శాతం వరకు ఆదా చేయడం ద్వారా, ఉన్నటువంటి నత్రజనిని పూర్తిగా ఉత్పత్తికరం చేస్తుంది.

IPSA POTASH
పొటాష్: మొక్కలకు అత్యంత ముఖ్యమైన ఆహారం. దమ్ములో (నత్రజని, భాస్వరంతో), పైరుమీద (నత్రజనితో) వాడితేరాలి.
IPCM 16/72 TEL